

ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్


2 లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 4, అక్టోబర్ 2026 16 పేజీలు



గ్రామ కంఠం ఇండ్లకు లీగల్ ప్రాపర్టీ కార్డులు

ఇన్నాళ్ల నిరీక్షణకు..

9లో

ఇక మోక్షం..!

12 ఏండ్లు నివాసం ఉంటే ఆ ఇంటి పై హక్కు పన్ను రసీదు..

- పక్కనున్న వారి వాంగ్మూలమే కీలకం
- గ్రామాల్లోని గ్రామ కంఠం పరిధిలోని ఇల్లు ఖాళీ స్థలాలకు రానున్న గుర్తింపు
- చొప్పదండి ఆబాదిలో 60 యేండ్ల నివాసం ఉన్న ఇండ్లకు మోక్షం
- కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయంతో మోక్షం పొందనున్న అబాది ప్రజలు

చొప్పదండి,ప్రభాతవార్త: గ్రామాల్లో దశాబ్దాలుగా ఆబాది (గ్రామ కంఠం) స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న వారికి చట్టబద్ధమైన ఆస్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఆబాది స్థలాల్లో నిరంతరాయంగా గత 12 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా నివాసం ఉంటున్నట్లు ఆధారాలు చూపిస్తే వారికి యాజమాన్య హక్కులు కల్పించనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వామి (సర్వే ఆఫ్ విలేజెస్ ఆబాది అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైస్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) స్కీం మోడల్ లో కొత్త భూభారతి (ఆర్ ఓ ఆర్) చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం చూపనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న కొనసాగుతున్న వ్యవసాయ భూముల ఆ సర్వేతో కలిపి ఈ ప్రక్రియ చేపట్టనుంది. ఈ మేరకు సర్వే, సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్లకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రాసీజర్ (ఎస్ ఓ పి) జారీ చేశారు. రెవెన్యూ, పంచాయితీ రాజ్, సర్వే శాఖల సమన్వయంతో గ్రామ గ్రామాన గ్రామ కంఠం సరిహద్దులను నిర్ణయించి, ప్రతి ఇంటికి డిజిటల్ కొలతలు తీసి స్పష్టమైన విస్తీర్ణంతో ఆస్తి హక్కు పత్రాలు అందించేలా కసరత్తు ముమ్మరం చేశారు.

రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులతో సమీక్ష నిర్వహణ, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశం

2 లో



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాత వార్త: రోడ్డు ప్రమా దాల నివార ణతో పాటు ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారుల ను ఆదేశించారు. శనివా రం కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులతో ఆయన సమీక్ష నిర్వహించారు.



2 లో

రాష్ట్రానికే ఆదర్శంగా గ్రీన్ కరీంనగర్

పచ్చదనం.. పరిశుభ్రత..

పర్యావరణ పరిరక్షణలో ట్రాన్స్ జెండర్ల భాగస్వామ్యం

ఆత్మవిశ్వాసంతో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

అర్హులైన వారికి రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు : కలెక్టర్ చిత్రా మిశ్రా

ఇన్నాళ్ల నిరీక్షణకు.. ఇక మోక్షం!

గ్రామ కంఠం ఇండ్లకు లీగల్ ప్రాపర్టీ కార్డులు

12 ఏండ్లు నివాసం ఉంటే ఆ ఇంటి పై హక్కు పన్ను రసీదు..

పక్కనున్న వారి వాంగ్మూలమే కీలకం

గ్రామాల్లోని గ్రామ కంఠం పరిధిలోని ఇల్లు ఖాళీ స్థలాలకు రానున్న గుర్తింపు

చొప్పదండి ఆబాదిలో 60 యేండ్ల నివాసం ఉన్న ఇండ్లకు మోక్షం

కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయంతో మోక్షం పొందనున్న ఆబాది ప్రజలు

చొప్పదండి,ప్రభాతవార్త: గ్రామాల్లో దశాబ్దాలుగా ఆబాది (గ్రామ కంఠం) స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న వారికి చట్టబద్ధమైన ఆస్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఆబాది స్థలాల్లో నిరంతరాయంగా గత 12 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా నివాసం ఉంటున్నట్లు ఆధారాలు చూపిస్తే వారికి యాజమాన్య హక్కులు కల్పించనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వామి (సర్వే ఆఫ్ విలేజెస్ ఆబాది అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైస్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) స్కీం మోడల్ లో కొత్త భూభారతి (ఆర్ ఓ ఆర్) చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం చూపనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న కొనసాగుతున్న వ్యవసాయ భూముల రీ సర్వేతో కలిపి ఈ ప్రక్రియ చేపట్టనుంది. ఈ మేరకు సర్వే, సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్లకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ ఓ పి) జారీ చేశారు. రెవెన్యూ, పంచాయితీ రాజ్, సర్వే శాఖల సమన్వయంతో గ్రామ గ్రామాన గ్రామ కంఠం సరిహద్దులను నిర్ణయించి, ప్రతి ఇంటికి డిజిటల్ కొలతలు తీసి స్పష్టమైన విస్తీర్ణంతో ఆస్తి హక్కు పత్రాలు అందించేలా కసరత్తు ముమ్మరం చేశారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న రెవెన్యూ చట్టాలన్నీ కేవలం వ్యవసాయ భూముల రికార్డుల నమోదుకే పరిమితం కావడం, గ్రామకంఠంలోని ఇళ్ళను, ఖాళీ స్థలాలను పూర్తిగా మినహాయించడంతో గ్రామీణ ప్రాంతాల వారు తమ సొంత స్థలాలకు చట్టబద్ధమైన ఆస్తి పత్రాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధరణి పోర్టల్ లోను వీటి నమోదుపై స్పష్టత లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వక, క్రయవిక్రయాలు జరపలేక సతమతం అవుతున్నారు. దీనికి పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త భూభారతి చట్టంలో ఆబాది భూములకు సమగ్ర హక్కుల రక్షణ కల్పించేలా ప్రత్యేక సెక్షన్లను పొందపరిచారు. సెక్షన్ 2 పరిధిలోనే ఆబాది ని స్పష్టంగా పేర్కొన్నారు. గ్రామంలో వ్యవసాయేతర అవసరాల కోసం వినియోగిస్తున్న ఇల్లు, షెడ్లు, వ్యాపార సముదాయాలు, ఖాళీ స్థలాలు, ఉమ్మడి ప్రజావసరాల స్థలాలను ఆవాదిగా వర్గీకరించి, వాటి డిజిటల్ సరిహద్దులను చట్టబద్ధంగా రికార్డు చేయనున్నారు.

12 ఏండ్లు నివాసం ఉంటే ఓనర్ షిప్ ఖరారు

ఆబాది స్థలాల్లో నివాసం ఉంటూ వారి వద్ద రిజిస్టర్డ్ దస్తావేజులు లేవు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. సేల్ డీడ్లు, గిఫ్ట్ డీడ్లు, వారసత్వ పత్రాలు ఉన్నవారికి వాటి ఆధారంగా హక్కులు కల్పిస్తూనే.. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేనివారికి ఇది ఎంతో మేలు చేయనుంది. సదరు ఆస్తిలో నిరంతరాయంగా గత 12 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారు ఆధారాలు చూపిస్తే వారికి యాజమాన్య హక్కులు కల్పించనున్నారు. ఎందుకోసం ఇంటి పన్ను రసీదులు, ఇరువైపులా ఉన్న ఇండ్ల యజమానుల వాంగ్మూలం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ఆ ఆస్తి ప్రభుత్వ నిషిద్ధ జాబితా సెక్షన్ 22 ఎ లేదా ప్రభుత్వ, పోరంబోకు పరిధిలోకి రాలేదని నిర్ధారించుకున్న తర్వాత ఆస్తిదారుగా ప్రకటిస్తారు. ఉమ్మడి ఆస్తుల విభజన కోరేవారు ఫారం 10 ద్వారా దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయిలో



కొలతలు వేసి వేర్వేరుగా ప్రాపర్టీ ఐడీలను కేటాయిస్తారు.

శాటిలైట్ మ్యాపింగ్ తో డిజిటల్ కొలతలు

పల్లెల్లో శాటిలైట్ ఇమేజింగ్, డ్రోన్లతో సేకరించిన ఆర్థోరిక్టిఫైడ్ ఇమేజెస్, గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లను అనుసంధానిస్తూ జి ఎన్ ఎస్ ఎస్ రోవర్లతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తారు. ప్రతి ఇంటిని, స్థలాన్ని ఖచ్చితమైన అక్షాంశ, రేఖాంశాలతో డిజిటలైజ్ చేస్తారు. క్షేత్రస్థాయి గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలో మొదట ప్రతి ఇంటికి తాత్కాలికంగా చల్తా నెంబర్ కేటాయించి, తర్వాత 4 కాలం ప్రొఫార్మాలో సమగ్ర సమాచారాన్ని నింపుతారు. భవన నిర్మాణ విస్తీర్ణం, ఖాళీ స్థలం, రోడ్డు ముఖ భాగం, సరిహద్దు కొలతలను లెక్కించి శాశ్వత ప్రాపర్టీ పార్సిల్ నెంబర్, యూనిక్ ఐడిని ఖరారు చేస్తారు. భవిష్యత్తులో ఇతరులు సెంటు స్థలాన్ని కూడా ఆక్రమించడానికి వీలు లేని విధంగా డిజిటల్ మ్యాపులను రెడీ చేసేందుకు సిద్ధమయ్యారు.

మూడు శాఖల సమన్వయంతో సర్వే

సర్వే, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టనున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి సమన్వయకర్తగా వ్యవహరిస్తూ సర్వేయర్, జిపిఓ, స్థానిక సిబ్బంది తో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియలో అవకతవకలకు తావు లేకుండా నాలుగు అంచెల క్వాలిటీ చెక్ చేయనున్నారు. సర్వే చేసిన రికార్డుల్లో మండల స్థాయిలో ఈఓఆర్డి, ఎంపీడీవో, డివిజన్ స్థాయిలో డీఎల్పిఓ, జిల్లా స్థాయిలో డిపిఓ లు స్వయంగా రికార్డులను పరిశీలించి సంతకాలు చేస్తారు. వీరిని జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తారు.

సర్కారు, పోరంబోకు, దేవాదాయ భూములకు రక్షణ : స్వామిత్వ సర్వే కేవలం ప్రైవేటు ఇండ్లకే కాకుండా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్ర జా ఆస్తులకు కూడా సంపూర్ణ రక్షణ కల్పిస్తుంది. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఆస్పత్రులు, కల్లాలు, స్మశానవాటికలు, ఖాళీ స్థలాలు, వీధులు, బాటలతో పాటు పోరంబోకు భూములను, దేవాదాయ, వక్ఫ్ ఆస్తులను సర్వే బృందం ప్రత్యేకంగా గుర్తించి హద్దులను నిర్ణయిస్తుంది. దీనివల్ల ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్టపడుతుంది. పంచాయితీ ఆస్తుల రిజిస్టర్ ఆధారంగా స్థానిక సంస్థల ఆస్తులుగా 45 కాలమ్స్ రిజిస్టర్లో నమోదు చేస్తారు.

గ్రామాల్లో ఆస్తి తగాదాలకు సెలవు : ఈ సర్వే పూర్తయితే గ్రామాల్లో తరతరాలుగా కొనసాగుతున్న ఇండ్ల సరిహద్దు తగాదాలకు, కోర్టు కేసులకు శాశ్వతంగా తెరపడనుంది. ఇప్పటివరకు గ్రామ కంఠంలోని ఇండ్లకు రిజిస్టర్డ్ హక్కులు పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకు రుణాలు పొందడం, ఆస్తుల క్రాయ విక్రయాలు జరపడం గ్రామీణులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. స్వామిత్ర ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం అధికారిక ఆస్తి పత్రం ఇవ్వడం వల్ల గ్రామాల్లోని ఆస్తులకు చట్టబద్ధత, మార్కెట్ విలువ లభిస్తాయి. నిర్దేశిత గడువులోగా, నాణ్యత ప్రమాణాలతో ఈ సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అధికారాలను ఇస్తూ ఆదేశించింది. సర్వే అనంతరం తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం 1923 ప్రకారం ఆస్తుల యజమానులకు సెక్షన్ 9(2) కింద ఫారం 17 నోటీసులు, సెక్షన్ 10(2) కింద ఫారం 18 నోటీసులు జారీ చేస్తారు. ఈ నోటీసులు అందిన 21 రోజుల్లోగా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం ఫారం 19 ద్వారా ఇస్తారు. విచారణ పూర్తి అయిన తర్వాత తుది రికార్డులను లాక్ చేస్తారు.



రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులతో సమీక్ష నిర్వహణ,

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రహదారులపై భారీ వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు, కాషన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్న రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఆటోలు, స్కూల్ వ్యాన్లు, బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకుండా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, స్పీడ్ గవర్నర్లు, సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జంపింగ్ తదితర ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ నిబంధనల అమలుతో పాటు వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ప్రమాదాల నివారణలో సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేస్తూ, రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు డి.సి.పి. అడ్మిన్ కె. శ్రీనివాస్, ట్రాఫిక్ ఎ.సి.పి. శ్రీనివాస్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనన్, సి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ అనిల్, ట్రాఫిక్ ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

మెట్ పల్లి డివిజన్ /ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, మెట్పల్లి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, సక్రమమైన పారిశుధ్య నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో అదనంగా నిర్మిస్తున్న వంటశాల, గదుల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయో, మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేయవచ్చో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చడంతో పాటు, నిర్మాణంలో ఉన్న అదనపు సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ, పీఆర్ అధికారి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి జై రాజ్, మండల తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే ఆదర్శంగా గ్రీన్ కరీంనగర్

పచ్చదనం.. పరిశుభ్రత..

పర్యావరణ పరిరక్షణలో ట్రాన్స్ జెండర్ల భాగస్వామ్యం

ఆత్మవిశ్వాసంతో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

అర్హులైన వారికి రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్,ప్రభాతవార్త : పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ట్రాన్స్ జెండర్ల ఆధ్వర్యంలో గ్రీన్ కరీంనగర్ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ట్రాన్స్ జెండర్లు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న గ్రీన్ కరీంనగర్ కార్యక్రమం పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ట్రాంజెండర్స్ అసోసియేషన్ అడ్వైజర్ ఈవీ శ్రీనివాసరావు నేతృత్వంలో, జిల్లా అధ్యక్షురాలు ఆశ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందిన ట్రాన్స్ జెండర్లకు కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తింపు కార్డులను అందజేశారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి..కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లలో చాలామంది విద్యావంతులు, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగినవారు ఉన్నారని తెలిపారు. తమ ప్రతిభకు తగిన అవకాశాలను



పెద్దపల్లిలో భగ్గుమన్న వర్గ పోరు...

పొట్టు పొట్టు కొట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు

సమాచారం ఇవ్వరు.. మమ్మల్ని అడిగేదెవరు అంటూ రగిలిపోయిన ఇరువర్గాలు

రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్‌లో రణరంగంగా మారిన గులాబీ సమావేశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి రాజకీయ తెరపై మరోసారి గులాబీ పార్టీ అంతర్గత కుమ్ములాటలు బట్టబయలయ్యాయి. పట్టణ శివారులోని రంగంపల్లి ఆర్ ఆర్ గార్డెన్స్‌లో బీ ఆర్ ఎస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం కాస్తా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఎవరికి వారు ఆధిపత్యం కోసం పావులు కదుపుతున్న వేళ, సమావేశం వేదిక సాక్షిగా నాయకులు బాహాబాహీకి దిగడం జిల్లాలో సంచలనం సృష్టించింది.ఎవరికి వారు హవా.. ముగింపు లేని ఆధిపత్య పోరు పెద్దపల్లి గడ్డపై బీఆరఎస్ పార్టీలో పట్టు కోసం నాయకుల మధ్య ఎప్పుడూ పోరు నడుస్తూనే ఉంటుంది. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఒకవైపు తన వర్గాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తుండగా, గతంలో బీ ఎస్ పీ నుంచి పోటీ చేసిన దాసరి ఉష, కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్ సైతం నియోజకవర్గంలో తమ హవా చాటేందుకు పావులు కదుపుతున్నారు. ఒకే తాటిపై నడవాల్సిన కీలక నేతలు వేర్వేరు దారులు తొక్కడంతో కిందిస్థాయి శ్రేణుల మధ్య నిత్యం రగిలే అసంతృప్తి ఈ సమావేశంలో ఒక్కసారిగా తారాస్థాయికి చేరింది.మాట మాటా పెరిగి... సభలోనే కుర్చీల యుద్ధం బీసీల హక్కులంటూ ప్రారంభమైన సమావేశంలో అనూహ్యంగా మాటల యుద్ధం కాస్తా చేతుల యుద్ధంగా మారింది. మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో ప్రత్యర్థ వర్గాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. తమకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఏకపక్షంగా సమావేశాలు ఎలా నిర్వహిస్తారంటూ నిలదీయడంతో వాతావరణం వేడెక్కింది. మాటామాటా పెరిగి ఆగ్రహం తలకెక్కిన ఇరువర్గాల కార్యకర్తలు హద్దులు మీరారు. చేతికి దొరికిన కుర్చీలు, కర్రలు, బండరాళ్లతో ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. సభా వేదికపైనే కుర్చీలు గాల్లోకి లేవడంతో నాయకులు, అతిథులు పరుగులు పెట్టాల్సి వచ్చింది.గాయపడిన కార్యకర్తలు.. రంగంలోకి దిగిన ఖాకీలు ఈ భీకర ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలతో నలగిపోయిన కొందరిని తోటి వారు హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ హఠాత్ పరిణామంతో ఉలిక్కిపడిన స్థానిక పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా ఆర్ ఆర్ గార్డెన్ చుట్టూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై కే. నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు వేగవంతం చేశారు. అధికారిక పార్టీ సమావేశంలోనే నేతలు రోడ్డునపడి కొట్టుకోవడం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

యూనియన్ బ్యాంక్ సేవలకు అంతరాయం

క్యాష్ ఆలస్యంగా రావడంతో వినియోగదారులకు పాట్లు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంక్ సేవలకు ప్రతిసారి అంతరాయం ఏర్పడుతుంది. అలాగే ప్రతి రోజు లాగానే శనివారం రోజున 12:30 గంటలకు క్యాష్ ను తీసుకు రావడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురయ్యారు.కొత్త సిబ్బంది రావడంతో క్యాష్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురి అయ్యారు.పదిన్నర గంటలకు ఇవ్వాల్సిన క్యాష్ ఆలస్యంగా రావడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురి అయ్యారు. ప్రతిసారి ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వినియోగదారులు తెలిపారు. ఆరకొర సేవలకు సిబ్బంది కసురు కుంటున్నారని వినియోగదారులు వాపోతున్నారు.ఇలాంటి తప్పిదాలు పునరావృత్తం కాకుండా యూనియన్ బ్యాంకు ఉన్నతాధికారులు దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. వినియోగదారుడు రాజిరెడ్డి జూలపల్లి మండలంలోని యూనియన్ బ్యాంకులు నాకు ఖాతా ఉంది. 10 గంటలకే డబ్బులు తీసుకోవడానికి బ్యాంకుకు వచ్చాను. డబ్బులు తీసుకోవడానికి ఓచర్ ఇవ్వమని అడిగితే డబ్బులు ఇంకా రాలేదని వచ్చిన తర్వాత ఓచర్ ఇస్తామని తెలిపారు. అలా నేను 12:30 గంటల వరకు వేచి చూశాను 12:30 తర్వాత డబ్బులకు ఓచర్ ఇచ్చారు. ఒకసారి వచ్చినప్పుడు నెట్‌వర్క్ లేదని, మరోసారి డబ్బులు లేవని, మరోసారి సిబ్బంది కొరత అని, ప్రతిసారి ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయి. బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి, సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని కోరుతున్నాం.



జాగృతి కళా బృందం అవగాహన కార్యక్రమం

కమలాపూర్: ప్రభాతవార్త.వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశాల మేరకు కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఇన్స్పెక్టర్ పి. నవీన్ ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళా బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు, స్థానిక సర్పంచ్ మరిలాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఇన్స్పెక్టర్ నవీన్ ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నవీన్ మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగంపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయాలని కోరారు. పాటలు, నాటికల ద్వారా అవగాహ నజాగృతి కళా బృందం సభ్యులు విద్యా ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, డయల్ 112, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల సంరక్షణ వంటి సామాజిక అంశాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు.



విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటాం: జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన అలువాల చిన్న నరసయ్య రెండు రోజుల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. అనంతరం మృతదేహానికి పంచనామా ప్రక్రియను పూర్తి చేయించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జువ్వాడి కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్ సర్పంచ్ జగన్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తదామరాజ్‌పల్లిలో

20 టేకు దుంగలు స్వాధీనం

మల్లాపూర్, ప్రభాతవార్త:



అటవీ సంపదను కాపాడాల్సిన అధికారుల పర్యవేక్షణపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ రాయికల్ రేంజ్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తదామరాజ్‌పల్లి గ్రామంలో అక్రమంగా టేకు కలప నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో మల్లాపూర్ సెక్షన్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 20 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.35 వేల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. అక్రమ కలప నిల్వకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి అటవీశాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారం స్థానిక విలేకరులతో శనివారం తెలిపారు. ఆయన వెంట ఫారెస్ట్ బీట్ అధికారులు సత్తార్, ఇలియాస్ ఉన్నారు.

నేరాలు-దారుణాలు



పెద్దపల్లిలో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్, పెద్దపల్లి పోలీసుల ఆకస్మిక దాడి

భూమ్‌నగర్‌లో మూడు ముక్కలాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్,

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూమ్‌నగర్ ప్రాంతంలో అక్రమంగా డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. శుక్రవారం ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నార్కోటిక్ టీమ్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి. శ్రీనివాసరావు నేతృత్వంలో ఎస్ ఐ దీకొండ రమేష్, పెద్దపల్లి ఎస్ హెచ్ ఓ కె నరేష్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పెద్దపల్లి టౌన్ పోలీసులు కలిసి భూమ్‌నగర్‌లోని ఒక ఇంటిలో మూడు ముక్కలాట ఆడుతున్న 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 52 ప్లేయింగ్ కార్డులతో పాటు రూ. 28,120 నగదు, 7 మొబైల్ ఫోన్లు,1 స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో ముస్త్యాల రాజేందర్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంట రమేష్, కాసర్ల మహేందర్ రెడ్డి, గుంజి మల్లాది, ఆడెపు శ్రీనివాస్ ఉన్నారు. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తుతో సహా తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ కే నరేష్ అప్పగించినట్లు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద

విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన ఊర సంపత్ రావు కు చెందిన సుమారు రూ.70 వేల విలువ గల ఎద్దు శుక్రవారం సాయంత్రం పాపక్కపల్లి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లే గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సరైన రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకరంగా ఉన్న వైర్లు, పరికరాలను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యుత్ ఘాతంతో ఎద్దును కోల్పోయిన రైతు సంపత్ రావు కు విద్యుత్ శాఖ తరపున తగు నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో పశువులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.



నీట్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



మెడికల్ కాలేజీ లో సీటు సాధించి నకోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల ఎస్ఎస్సి 202223 బ్యాచ్ పూర్వ విద్యార్థినులు వుషకోల శరణ్య, నీలి వినుశ్రీ లు నీట్ లో ర్యాంక్ సాధించి మెడికల్ కాలేజీ లో సీటు సాధించిన సందర్భంగా వారికి పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ సాజిద్ అహ్మద్, సూపరెండెంట్ ఆఫ్ గవర్నమెంట్ హాస్పిటల్, మెట్పల్లి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



శిశు మందిరం పాఠశాలలోనే తన చిన్ననాటి చదువులు కొనసాగాయని, చిన్నప్పటి నుండే విద్యార్థులకు మంచి క్రమశిక్షణ తో పాటు సంస్కారం, విలువలతో కూడిన విద్య నేర్పుతారని, అందుకే ఎంతో మంది శిశు మందిరం పాఠశాలల్లో చదువుకొని ఎంతో పేరు ప్రఖ్యాతులు పొంది సమాజానికి కూడా ఎంతో కొంత సేవ చేస్తూ తమ చదువుకు, పాఠశాలకు తగిన గుర్తింపు తెస్తున్నారని, మీరు కూడా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, సమితి సభ్యులు చెట్పెల్లి శంకర్, కొత్త సందీప్, అందె శివ ప్రసాద్, ర్యాంక్ సాధించిన విద్యార్థుల తల్లి దండ్రులు నీలి శ్రీనివాస్ వినోద దంపతులు, వుషకోల జగదీశ్ దంపతులు, సహ ఆచార్యులు జుంబర్తి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలతో ఎండుతున్న పంటలు

నిరసన తెలిపిన కలిగోట రైతులు



కథలాపూర్ (ప్రభాతవార్త) ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కరెంటు కోతలతో పూర్తిగా ఎండిపోయి రైతులు నష్టపోతున్నారని శనివారం మండలంలోని కలిగోట గ్రామ రైతులు నిరసన తెలిపారు, కరెంటు సమస్యలతో సబ్ స్టేషన్ వద్ద కలికోట రైతులు నిరసన తెలిపి ఏ ఈ అశోకు వినతిపత్రం సమర్పించారు శనివారం నుండి 11గంటలు నిరంతర విద్యుత్తు స రఫరా ఇస్తామని ఏఇ హామీ ఇచ్చారని రైతులు తెలిపారు, కాగా 3ఫేస్ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురైతే మండల వ్యాప్తంగా రైతులు రోడ్లెక్కి తీవ్రనిరసనలు చేస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కలికోట గ్రామ రైతులు పాల్గొన్నారు

5వ వార్డును సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 5వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అష్టలక్ష్మి టెంపుల్ ఏరియాతో పాటు వార్డులోని పలు ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.వీరి వెంట కౌన్సిలర్ సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, మనపూరి పవిత్ర మహేష్, పంబాల సుజాత రాము, సామల జమున రాజశేఖర్, బొల్లారపు స్వప్న గిరిధర్, సీరిపురం శ్రీలత శ్రీనివాస్, క్యాదాసు నవీన్, వార్డు ప్రజలు, అధికారులు ఉన్నారు

ఘనంగా సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలు

"ఇంటిలోనే కులం..
గడప దాటితే అందరం హిందువులమే"
- సామాజిక సమరసత వేదిక
రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ పిలుపు



బీర్ పూర్ ప్రభాత వార్త. సామాజిక సమరసత వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో 17 గ్రామాల గ్రామ పెద్దల ఆత్మీయ సమావేశం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ శ్రీ అప్పాల ప్రసాద్ జీ ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. నేటి సమాజంలో హిందూ ధర్మంపై జరుగుతున్న అన్యాయాలను, అగైత్యాలను అడ్డుకోవడానికి హిందువులంతా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఉద్ఘాటించారు. మన దేశంలో హిందువుల మధ్య సరైన సమైక్యత లేకపోవడం వల్లే అనేక విపత్తులు, సవాళ్లు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "ఇంటిలోనే కులం... గడప దాటితే మనమందరం హిందువులమే" అనే భావన ప్రతి ఒక్కరిలో బలంగా నాటుకుపోవాలని, ఎలాంటి కుల, మత భేదాలు లేకుండా సోదరభావంతో కలిసి జీవించాలని సూచించారు. మన సంస్కృతిని, ధర్మాన్ని, మన రాబోయే తరాలను కాపాడుకోవాలంటే హిందూ సమాజం ఐక్యంగా ఉండటం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. మనమందరం ఈ పవిత్ర భారతదేశంలో జన్మించిన భారత్ మాత ముద్దుబిడ్డలమని గుర్తుంచుకుని, సమరసతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక సమరసత వేదిక ద్వారా సమాజంలోని అన్ని వర్గాలను ఒక్కటి చేస్తూ, సమతా భావాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. కార్యక్రమానంతరం ప్రధాన వక్తను మరియు విచ్చేసిన పెద్దలను నిర్వాహకులు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక కరీంనగర్ విభాగ్ కన్వీనర్ చిట్ల గంగాధర్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న, తుంగూర్ గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు, జగిత్యాల జిల్లా ధర్మాచారి ప్రముఖ్ పోద్దిపర్తి మధు కుమార్ ఆచార్యులు, సంతోష్ కుమార్ ఆచార్యులు, జిల్లా కన్వీనర్ సర్ద రవితేజ, తుంగూరు గ్రామ ఉపసర్పంచ్ శీలం లింగన్న, వార్డ్ మెంబర్ బండారి తిరుపతి, ధ్యావనపల్లి జలంధర్, కొండ మల్లేష్, ఆడెపు రమేష్, అశోక్, మధు, కృష్ణలతో పాటు 17 గ్రామాల నుంచి విచ్చేసిన గ్రామ పెద్దలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

రాబోయే ఆర్టీసీ ఎన్నికల్లో జేఏసీ కూటమిని గెలిపించండి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : ఈనెల 9వ తేదీన జరగనున్న ఆర్టీసీ రాష్ట్ర సెక్రటరీలు డిపో సెక్రటరీల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కోరుట్ల ఆర్టీసీ డిపోలో ఈదుల వెంకన్న మోలానాలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఏసీ కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతామన్నారు. ప్రభుత్వంలో విలీనం.. ఉద్యోగుల భద్రత.. ప్రధాన డిమాండ్ల సాధనకై కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర జనరల్ సెక్రటరీకి బస్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, డిపో రీజినల్ సెక్రటరీకి నిచ్చెన గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కోరుట్ల డిపోలో 190 ఓట్లు ఉన్నాయని అవన్నీ కూడా జేఏసీ కూటమికి పడేవిధంగా స్థానిక నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు, కోరుట్ల ఆర్టీసీ డిపో డ్రైవర్లు కండక్టర్లు, మెకానిక్ లు ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

వెంకటరాములు జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో వెంకటరాములు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌నగర్‌లోని అష్టలక్ష్మి దేవాలయం వద్ద హౌస్ కీపింగ్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు గుంటుక మహేష్, కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాస్ రావు, కొమ్ముల జీవన్ రెడ్డి, కొమ్ముల జగపతి రెడ్డి, అలిశెట్టి భూమ్ రెడ్డి, మండలోజు రవీందర్, ఎలేటి లక్ష్మారెడ్డి, నల్ల గంగాధర్, కల్లెం గంగారెడ్డి, గోనే రమేష్, గాజెంగి నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ పొట్ట సురేందర్‌ను పరామర్శించిన నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ పొట్ట సురేందర్ తండ్రి పొట్ట గంగాధర్ గల్ఫ్‌లో మృతి చెందగా ఈమధ్యనే గల్ఫ్ నుంచి మృతదేహాన్ని తీసుకురాగా, కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రిని కోల్పోయిన విషాదంలో ఉన్న పొట్ట సురేందర్‌ను శనివారం తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.పేట భాస్కర్ జేఏసీ నాయకులతో కలిసి సురేందర్ ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, బండారి శంకర్, ఇట్యాల రాజేందర్, జగ్గయ్య, డా. అబ్దుల్లా, శనివారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్ తదితరులున్నారు.

స్వశక్తి సంఘాలకు సర్కారు అండ..
ఆర్థిక ప్రగతికి బాట..

మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు..

స్వశక్తి సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్..

రూ.1.15 కోట్లతో చైతన్య జ్యోతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త: స్వశక్తి సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లో స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో రూ.1.15 కోట్లతో ఏర్పాటు చేసిన చైతన్య జ్యోతి పెట్రోల్ బంక్‌ను శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులతో పాటు టిఫిన్ సెంటర్లు, చిరు వ్యాపారాలు, స్కూల్ యూనిఫాం కుట్టు కేంద్రాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏడు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని చెప్పారు.మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రుణ పరిమితిని



రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 15,715 స్వశక్తి సంఘాలకు రూ.33.42 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు. మహిళా సంఘాల సభ్యులకు బీమా భరోసా కల్పిస్తున్నామని, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల బీమా సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు.ఐకేపీ కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యాసంగిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా ఆయిల్‌పామ్, కూరగాయలు, మొక్కజొన్న తదితర ప్రత్యామ్నా య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ కలిందిని, అడిషనల్ డీఆర్‌డీఓ రవీందర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పుష్కర అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలి

దేవాదాయ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ,

నిర్ణీత సమయంలోగా పనులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని దేవాదాయ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. శనివారం గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, పుష్కర పనుల్లో భూసేకరణ, టెండర్లు, సాంకేతిక అనుమతులు, ఎల్.ఓ.ఏ. తదితర ప్రక్రియలను వేగవంతం చేసి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతులు ముందుగానే సిద్ధంగా ఉండేలా శాఖల మధ్య సమన్వయం పెంచాలని ఆదేశించారు. పుష్కర పనులకు అవసరమైన భూముల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు, ప్రభుత్వ ఉత్తర్వుల అనంతరం చేపట్టాల్సిన తదుపరి చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని పుష్కర పనులకు సంబంధించి ఇరిగేషన్ శాఖ భూసేకరణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో తదుపరి



ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. 36 పనులకు గాను 234.05 కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ అవసరాలపై సమీక్షించారు. భక్తుల రద్దీ, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, భద్రత, అందుబాటులో ఉన్న పుష్కర ఘాట్ల సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని కొత్త ఘాట్ల నిర్మాణం, ఉన్న ఘాట్ల విస్తరణ, మరమ్మతులపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో వేములూరు, జంగాం ప్రాంతాలకు సంబంధించి ఇప్పటికే గోదావరిఖని, సుందిళ్ల, గొల్లవాడ ప్రాంతాల్లో ఘాట్లు ఉన్నందున కొత్త ఘాట్ల నిర్మాణానికి బదులుగా గోదావరిఖని ఘాట్‌ను 50 మీటర్లు పొడిగించడం, సుందిళ్లగోలివాడ ఘాట్లను పునరుద్ధరించడం వంటి పనులను చేపట్టాలని సిఫార్సు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 116 కోట్ల రూపాయలతో 60 టైర్1 పనులు చేపడుతుండగా, వీటిలో 35 పనులు ప్రారంభమయ్యాయి. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 246.40 కోట్ల రూపాయలతో, ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో 134 కోట్ల రూపాయలతో, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 65.90 కోట్ల రూపాయలతో, మున్సిపాలిటీల పరిధిలో 48.90 కోట్ల రూపాయలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాలో మంథని పుష్కర ఘాట్లు, గౌతమేశ్వర ఆలయ పరిసరాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్.డి.ఓ. మంథని సురేష్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, మున్సిపల్, దేవాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 18న సద్దుల బతుకమ్మ..
20న విజయదశమి.. జరుపుకోవాలి..

వేద పండితులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ ప్రాంతంలో ప్రకృతి పండుగగా కొనియాడబడే పూల పండుగలు.. యావత్తు భారతదేశం జరుపుకునే దసరా (విజయదశమి) పండుగల తేదీలను ప్రముఖ వేద పండితుడు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ శనివారం వెల్లడించారు. తెలంగాణ ప్రాంతంలో మహిళలు ముఖ్యంగా యువతులు, పిల్లలు అంబరాన్నంటే సంబరాలతో జరుపుకునే పండుగలు బతుకమ్మ పండుగ. ఈ నెల 10వ తేది రాత్రి వరకు అమావాస్య ఉండడంతో 11వ తేది పాడ్యమి నుండి దేవి నవరాత్రులు (చిన్న బతుకమ్మ ఆటలు) ప్రారంభమవుతాయని 18వ తేదిన ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేసే.. సద్దుల పెద్ద బతుకమ్మను ఘనంగా జరుపుకోవాలన్నారు. 19వ తేదిన మహానవమి కావడంతో 20వ తేది మంగళవారం విజయదశమి (దసరా, శమీవృక్ష పూజలు) పండుగను నిర్వహించుకోవాలని వేద పండితులు కృష్ణమూర్తి శర్మ వెల్లడించారు. ఈ సారి అటు సద్దుల బతుకమ్మ పండుగ ఆదివారం కావడం, దానికి తోడు మంగళవారం దసరా కావడంతో తెలంగాణలో మూడు రోజుల పాటు పండుగ పర్వదినాలు పల్లెల నుండి పట్టణాల వరకు జోష్ నింపుతాయని యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేద రైతుకు వైద్య ఖర్చుల కోసం..
2లక్షల 50వేల ఎల్ఓసి అందించిన ప్రణవ్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలా పూర్ మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు గువ్వాడి బాబురావు ఆనారోగ్య సమస్యలతో ఆరోగ్యం క్షీణించిపోగా, హుటాహుటిన హైద్రాబాద్ లోని నిజాం ఇన్స్‌స్టిట్యూట్ మెడికల్ సైన్స్ (నిమ్స్)కు తరలించారు. బాబురావుకు వైద్య ఖర్చుల కోసం చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడు తుండగా, కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా శనివారం హుటాహుటిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహాకారంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని ఓడితల ప్రణవ్‌బాబు బాబురావు భార్య లక్ష్మికి అందజేసారు. నిరుపేద రైతు కుటుంబానికి పెద్ద మొత్తంలో వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసిన ఓడితల ప్రణవ్‌కు శంభునిపల్లి గ్రామస్తులు, కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రణవ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.


CHIEF MINISTER'S OFFICE



సమాచారం ఇవ్వడానికి ఎందుకీ జాప్యం?

ఆర్టీఐపై కార్పొరేషన్‌కు కమిషన్ ఆగ్రహం

15 రోజుల్లో సమాచారం ఇవ్వాలని ఆదేశం

గోదావరిఖని, ప్రభాత వార్త: ప్రజలు అడిగిన సమాచారాన్ని నిర్ణీత గడువులో ఇవ్వడానికి ఎందుకీ జాప్యం? మొదటి అప్పీల్ చేసినా స్పందించకపోవడానికి కారణమేంటి? రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తీరుపై తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు. కార్పొరేషన్‌లోని వివిధ నిర్మాణాలు, అక్రమ నిర్మాణాలకు సంబంధించిన సమాచారంపై తాను దాఖలు చేసిన అప్పీల్‌పై శనివారం కమిషన్ కార్యాలయంలో విచారణ జరిగింది.ఆర్టీఐ చట్టం ప్రకారం కోరిన సమాచారాన్ని 30 రోజుల్లో అందించాల్సి ఉన్నప్పటికీ అధికారులు స్పందించలేదని దినేష్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. మొదటి అప్పీల్ దాఖలు చేసినప్పటికీ సమాచారం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై కమిషన్ అధికారుల తీరును ప్రశ్నించినట్లు పేర్కొన్నారు.ప్రజలకు కల్పించిన సమాచార హక్కును అధికారులు నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని కమిషన్ సూచించినట్లు దినేష్ తెలిపారు. మరో 15 రోజుల్లోగా కోరిన సమాచారాన్ని అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. అప్పటికీ సమాచారం ఇవ్వకపోతే సంబంధిత ప్రజా సమాచార అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతోపాటు చట్టప్రకారం భారీ జరిమానా విధించే అవకాశం ఉందని కమిషన్ హెచ్చరించినట్లు దినేష్ వెల్లడించారు.

తొమ్మిదో తరగతి ఎస్ఏ1 పరీక్షలకు బాహ్య మూల్యాంకన కేంద్రం ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో తొమ్మిదో తరగతి విద్యార్థుల ఎస్ఏ1 పరీక్ష జవాబు పత్రాల బాహ్య మూల్యాంకన కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు.జూలపల్లి ఎంఈఓ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ బాహ్య మూల్యాంకన ప్రక్రియను నిర్వహిస్తున్నారు.రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులకు నిర్వహించే ఎస్ఏ1 పరీక్షలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందులో భాగంగా జూలపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన ఎస్ఏ1 పరీక్షల జవాబు పత్రాలను ఆయా పాఠశాలల నుంచి ఎంఆర్‌సీ జూలపల్లికి తరలించి బాహ్య మూల్యాంకనం చేపడుతున్నారు.తొలిదశలో గణితం సబ్జెక్టుకు సంబంధించిన జవాబు పత్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రానికి తీసుకువచ్చి,నియమితులైన గణిత సబ్జెక్టు ఉపాధ్యాయులతో మూల్యాంకనం చేయించారు.పాఠశాల స్థాయిలో కాకుండా బాహ్య మూల్యాంకనం నిర్వహించడం వల్ల జవాబు పత్రాల పరిశీలనలో పారదర్శకత, సమానత్వం,నాణ్యత పెంపొందే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.షెడ్యూల్ ప్రకారం రానున్న ఎస్ఏ1 పరీక్షల్లో తొమ్మిదో తరగతికి సంబంధించిన వివిధ సబ్జెక్టుల జవాబు పత్రాలను ప్రతిరోజూ సబ్జెక్టుల వారీగా ఎంఆర్‌సీ జూలపల్లికి తరలించి, ప్రత్యేకంగా నియమించిన ఉపాధ్యాయులతో బాహ్య మూల్యాంకనం నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు.ఈ విధానం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని మరింత సమర్థవంతంగా అంచనా వేయడంతో పాటు, ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి,వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.



ఎస్ఐఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త

ఎస్ ఐ ఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. శనివారంమెట్ పల్లి ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులు ప్రతి నోటీసుదారునికి తప్పనిసరిగా అందేలా బీఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.నోటీసుల పంపిణీలో ఎలాంటి నిరక్ష్యాన్నికి తావులేకుండా, ప్రతి నోటీసుదారునికి సకాలంలో నోటీసులు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచాలని సూచించారు. నోటీసులు అందించిన వివరాలను పక్కాగా నమోదు చేయడంతో పాటు, పంపిణీ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని బీఎల్వోలకు స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, పకడ్బందీగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, పంపిణీ, స్వీకరణకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మెట్ పెల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత మండల తహసీల్దార్లు, బీఎల్వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మేడిపల్లి భూ నిర్వాసితులకు అందని పూర్తి నష్టపరిహారం

మా భూముల్లో మేం పంటలు వేసుకుంటాం

మా విలువైన భూములు లాక్కొని

మాకు అన్యాయం మేడిపల్లి రైతుల ఆవేద

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కొరకు సుమారు 220 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విషయం విధితమే. కానీ రైతులకు రావలసిన పూర్తి నష్టపరిహారాలు మరియు డిమాండ్ల విషయంలో అధికారులు తీవ్ర నిరక్ష ్యం చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అందరి రైతులకు రావాల్సిన పూర్తి నష్టా పరిహారాలు మరియు ఇచ్చిన డిమాండ్లను రైతులకు అందించాలని లేనిపక్షంలో మా భూముల్లో మేమే



పంటలు పండించుకుంటామని రైతులు హెచ్చరిస్తున్నారు. మూడు నెలల క్రితం కోకో కోల కంపెనీ ఏర్పాటులో భాగంగా స్థల పరిశీలనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రైతులకు పెండింగ్ లో ఉన్న నష్టపరిహారాలు మరియు ష్టర్స్ ఇంకా రావాల్సిన డిమాండ్లను వారం రోజుల్లోగా అందిస్తామని మాట ఇచ్చారనీ ఇప్పుడు మూడు నెలలు గడిచిన అందకపోయేసరికి మంత్రి మాట ఎటుపాయే అని రైతులందరూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మేడిపల్లి రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నారు.

సమాజ సేవను బాధ్యతగా భావించాలి

నెలకు 100 కార్మికులకు అండ .అభినందనీయం.

నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

సింగరేణి కమ్యూనిటీ హాల్ లో మెగా రక్తదాన శిబిరం ప్రారంభించి

జిఎంలుసుంకర మధుసూదన్ కొలిపాక నాగేశ్వరరావు

రామగిరి ప్రభాతవార్త

నెలకు 100 ఆపదలో అండ , సేవే మా గుణం ఐక్యతే మాకు ఆభరణం అనే నినాదంతో రామగుండం రీజియన్ లో సింగరేణి యువ కార్మికులు చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని ఇతర కార్మిక వర్గం మరియు ఇతరులు బాధ్యత గా భావించి ముందుకు సాగాలని ఆర్జీ 3 మరియు ఏపీఏ ఏరియా జనరల్ మేనేజర్లు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్లో సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ఐఈడి డిజిఎం మురళీకృష్ణ, ఏజీఎం బండి సత్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.,సేవ చైతన్య కార్యక్రమాలు ఆదర్శవంతంసింగరేణి యువబలగం సభ్యులు మూడు సంవత్సరాల కాలంలో సింగరేణి తమ వంతు బాధ్యతగా సమాజంలోని పేదలు, నిరుపేద కుటుంబాలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ 130 పేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి లేదా ఇతర కారణాలవల్ల ఆసుపత్రుల్లో ఉండి కనీసం బిల్లులు చెల్లించలేని కడు నిరుపేదలలో పలువురికి వారి అవసరాన్ని బట్టి ధనరూపంలోనూ, వస్తురూపంలోనూ సహాయం చేయడం ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో చేయూతగా మొక్కలు నాటడం మరియు ఖాళీ ప్రదేశాలలో సీడ్ బాల్స్ వేయడం లాంటివి నిర్వహిస్తూ బ్లడ్ డోనర్స్ గ్రూపులో సభ్యుల మరియు బ్లడ్ గ్రూప్ వివరాలు పొందుపరిచి రక్తం అవసరమైన వారికి అందేలా చేయడం సేవా గుణాన్ని పెంపొందిస్తుందన్నారు .నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ ఓ సి పన్ లో ఈ పి ఆపరేటర్ గా పనిచేసే అనారోగ్యంతో మరణించిన నరసింహుల వీరారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ముగ్గురు నిరుపేద కుటుంబాల వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సమకూర్చగా జిఎంలు మధుసూదన్ మరియు నాగేశ్వరరావు టీబీజీకే అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మిగిలిన అధికారులు, నాయకులతో కలిసి ముగ్గురు నిరుపేదలైన మహిళలకు నిత్యవసర సరుకులు అందజేశారు. నిరుపేదలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని ఇలాంటిది తోచిన విధంగా ప్రతి ఒక్కరు చేయూతని అందించేలా చూడాలని పేర్కొంటూ తమ వంతు బాధ్యతగా రానున్న రోజుల్లో నిర్వహించే కార్యక్రమంలో నిరుపేదలను ఆదుకునేందుకు ఇట్టి కార్యక్రమం ద్వారా చేయూతనందిస్తామని సభ్యులకు తెలియజేశారు.



మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిఎంలు తల సేమియా వ్రాదీగ్రస్తులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో కిడ్నీ సమస్యలతో బాధపడి డయాలసిస్ స్థితిలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అవసరమైన రక్తాన్ని సేకరించే సదుద్దేశంతో సింగరేణి యువబలగం వారు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువ బలగం సభ్యులు మరియు ఇతరులు 150 మందికి పైగా విచ్చేసి రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ చక్రవర్తి గారు మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొకరికి ఆరోగ్య ప్రదానం చేయడమేనని దీంతోపాటు రక్తనిచ్చేవారు సైతం ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకునే వారు అవుతారని పేర్కొన్నారు. రక్త కణాలు సైతం పునరుత్పత్తి జరిగి కొంత ఇన్ఫెక్షన్లకు విముక్తి కలిగే అవకాశం ఉంటుందని మూడు నెలల్లోనే మానవ శరీరంలో రక్తం ఎప్పటి మాదిరిగా తయారవుతుందని వివరించారు. యువత పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమానికి ముందుకు రావడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు.ఈ సేవా ప్రస్థానంలో ఒక్కరు లేదా ఇద్దరి కృషి మాత్రమే కాకుండా, సింగరేణి యువ బలగం సభ్యులందరి సహకారం, ఆదరణ, అభిమానం, ఐక్యతతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఇదే స్ఫూర్తిని ఐక్యతను కొనసాగించాలని సూచించారు. సింగరేణి పరంగా మరి అధికారులుగా నాయకులుగా పూర్తి సహాయ సహకారాలు సింగరేణి యువబలగానికి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి ఐఎన్టీయూసీ నాయకులు రామారావు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శఫ్రుద్దీన్ ఎస్ఐ స్వామి తదితరులతోపాటు సింగరేణి యువ బలగంపాశం శ్రీనివాస్ రెడ్డి ,వీరగోని సంతోష్ గౌడ్ ,బోయినపల్లి శ్రీకాంత్ రావు ,బుడిగే క్రాంతి కుమార్, మాదారపు కేశవ రావు ,గుజ్జుల రాజశేఖర్ రెడ్డి , మల్లోరి నికేష్ రెడ్డి, గాండ్ల సతీష్ ,గండి శ్రీనివాస్, మండ సురేష్, వంశీనాథ్ ,జగన్నాథం రవి, వేముల శ్రీకాంత్, పూజారి కిరణ్ ,వాసాల రామాంజనేయులు, బీరం సంజీవ్, అనవేనీ సంజీవ్, అట్టే బాబు జోసెఫ్ ,వేగోళం శ్రీనివాస్, పరిషవేణి సమ్మయ్య,మహేష్, సందీశ్రీనివాస్ రెడ్డి,రవి,సూర్య ప్రకాష్,కట్ల సంతోష్,మేకల రమేష్, రాకేష్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్ డాక్టర్ ప్రేమ్ సాయి సూపర్ వైజర్ మాధవి సిబ్బంది రవి వర్మ రజిత రాజేష్ హరీష్ తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లి వార్త



మల్లాపూర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా వంశీధర్ రెడ్డి

మల్లాపూర్ ప్రభాతవార్త,:



మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా వంశీధర్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా మురళి, ప్రధాన కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా హరీష్, ఉపాధ్యక్షుడిగా సురేష్‌లతో పాటు నూతన కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అందరికీ ఎల్లప్పుడూ వెన్నంటి ఉండి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలి



మల్లాపూర్, ప్రభాతవార్త:

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చెరుకు రైతులను మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనూప్‌రావు ఆరోపించారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఇప్పటివరకు ఎలాంటి ముందడుగు పడలేదని అన్నారు.ఈ నెల 6న ఇందూర్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృత్వంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఎదుట నిర్వహించనున్న బీజేపీ రణభేరి సభను రైతులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలకు ప్రజలు ఎన్నికల్లో సమాధానం చెబుతారని వారు అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్షి ్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శేఖర్, నాయకులు గంగరాజన్, నర్సా రెడ్డి, కాంతయ్యచారి, సత్తెమ్మ తదితరులు



పాల్గొన్నారు.

మెట్ పల్లి లో దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ చెన్నకేశవనాథ స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలంతా కలిసికట్టుగా దసరా వేడుకలను వైభవంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో చర్చించారు.కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నాగేశ్వర్ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఆలయ అర్చకులు, కౌన్సిలర్లు, పట్టణ

గ్రామానికి ప్రత్యేక లైన్ మెన్ ను నియమించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని దాచారం గ్రామానికి ప్రత్యేక జూనియర్ లైన్ మెన్ ను నియమించాలని కోరుతూ బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య విద్యుత్ శాఖ అధికారికి నగేష్ కు శనివారం వినతిపత్రం అందజేశారు.గ్రామంలో లైన్ మెన్ లేకపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు రైతులు,గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అత్యవసర సమయాల్లో సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక లైన్ మెన్ ను నియమించాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం,కోలునూరి ముత్తక్క,భారతి,జంగిటి అజయ్,భూమల్ల ప్రశాంత్,మారవేణి శ్రీశైలం,దేవరాజ్,నరిగే మహేష్,బర్ల శేఖర్,గజ్జెల పర్శరాం,గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పక్కాగా చేపట్టాలి



కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లాలో 'భూ భారతి' పథకం కింద చేపడుతున్న భూముల రీ సర్వే, ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వే ప్రారంభానికి ముందే రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డులను నమోదు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని 18 రోవర్ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైతే లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించుకోవాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములను స్పష్టంగా గుర్తించాలన్నారు. అలాగే ఫారం 6, 7, 8 దరఖాస్తులను గడువులోగా పరిష్కరించి ఓటర్ల జాబితా సవరణను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమీక్షలో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కేఎస్‌బీ కుమారి, సర్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వెల్జీపురం,ఓబులాపురం,చిక్కుడువానిపల్లె,రామోజీపేట గ్రామాల రైతుల 20 ఏళ్ల లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించనుంది. రూ.3.76 కోట్ల అంచనా వ్యయంతో వెల్జీపురం సబ్‌స్టేషన్ మంజూరైంది.మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవతో సబ్‌స్టేషన్ మంజూరు ప్రక్రియ పూర్తయింది.హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఎమ్మెల్యే మంజూరు పత్రాన్ని వెల్జీపురం సర్పంచ్ నాయిని నవీన్ కుమార్‌కు అందజేశారు.సబ్‌స్టేషన్ ఏర్పాటుతో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గుండ వెంకటేశం,మాజీ ఏఎంసీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు బీజేపీ మహిళా మోర్చా వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య శనివారం మండల తహసీల్దార్ సురేష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహాలక్ష్మి ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,యువ వికాసం,గృహజ్యోతి,చేయూత పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని కోరారు.అర్హత ఉన్నప్పటికీ పథకాలు అందని వారిని గుర్తించి వెంటనే ప్రయోజనం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం,జిల్లా కార్యవర్గ సభ్యురాలు కోలునూరి ముత్తక్క,అలువాల భారతి,మండల నాయకులు జంగిటి అజయ్,భూమల్ల ప్రశాంత్,శ్రీశైలం,రగుడ దేవరాజ్,నరిగే మహేష్,శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నారపాక అశోక్ ఆధ్వర్యంలో జగిత్యాలలో ముమ్మరంగా స్వచ్ఛ భారత్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు,పూదరి అరుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలతో కలిసి చింతకుంట చెరువు పరిసరాలను శుభ్రం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించారుఈ సందర్భంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు,పురుష కార్మికులకు దుస్తులు అందజేసి గౌరవించారు. "స్వచ్ఛ భారత్ – ఆరోగ్య భారత్" లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్,ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కౌశెట్టి తిరుపతి,కౌన్సిలర్లు సిరిపురం లత శ్రీనివాస్, నిమ్మల నాగరాజు,గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్,ఎస్సీ మోర్చా,వివిధ మోర్చాల నాయకులు,పార్టీ ప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



జ్యోతి కాలేజ్‌లో నూతన కోర్సులు

ఎం.ఏ. ఎడ్యుకేషన్, ఈసీసీఈ డిప్లొమా ప్రవేశాలు ప్రారంభం

సిరిసిల్ల ప్రాంగణంలో దూరవిద్య అవకాశం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

సిరిసిల్లలోని జ్యోతి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బి ఆర్ ఏ ఓయూ) ద్వారా దూరవిద్య (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) పద్ధతిలో కొత్తగా ఎం.ఏ. ఎడ్యుకేషన్ (ఎం .ఏ . ఎడ్యుకేషన్), డిప్లొమా ఇన్ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీ ఈ) కోర్సులను మంజూరు చేసినట్లు విశ్వవిద్యాలయ విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డాక్టర్ వై. వెంకటేశ్వర్లు తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాల (అడ్మిషన్స్) గడువును అక్టోబర్ 13, 2026 వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఆసక్తి ఉన్న విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ సందర్శించి ఖిప్రవేశ నమోదుఖి ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, విద్యార్థులు తాము ఎంచుకున్న స్టడీ సెంటర్‌ను నేరుగా సంప్రదించి తదుపరి అడ్మిషన్ వివరాలు తెలుసుకోవాల్సి ఉంటుంది.పూర్తి సమాచారం మరియు వివరాల కోసం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాల్సిందిగా డైరెక్టర్ డాక్టర్ వై. వెంకటేశ్వర్లు సూచించారు.

తంగళ్లపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ మోర లక్ష్మీ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు లు లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు,ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ జలగం ప్రవీణ్ కుమార్,ఆర్ ఐ సాయి కృష్ణ,జీపీవో ఆంజనేయులు,పాలకవర్గ సభ్యులు,రేషన్ షాప్ నిర్వాహకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఐటీఐ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలంలోని ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ మోసాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్ లు, అనుమానాస్పద లింకులను తెరవవద్దని, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. మోసానికి గురైతే వెంటనే 1930 కు ఫోన్ చేయాలన్నారు.గంజాయి, డ్రగ్స్, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ కు యువత దూరంగా ఉండాలని, మైనర్లపై జరిగే నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వరరావు,ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్షర సేవలో అభయ హస్తం

113 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగుల పంపిణీ

పిల్లల ముఖాల్లో చిరునవ్వులు నింపిన రిటైర్డ్ మాస్టర్ రాజేశ్వర్



బీర్ పూర్ (ప్రభాతవార్త): పాఠశాలల వికాసానికి, పేద విద్యార్థుల అభ్యున్నతికి దాతల సహాయ సహకారాలు ఎంతో అభినందనీయమని బీర్ పూర్ మండల విద్యాశాఖ మరియు ఉపాధ్యాయ లోకం కొనియాడింది. బీర్ పూర్ మండలంలోని మంగేల ఎంపీయూపీఎస్ పాఠశాలలో శనివారం రోజు ఏర్పాటు చేసిన విశేష కార్యక్రమంలో పూర్వ రిటైర్మెంట్ ఉపాధ్యాయులు, ప్రముఖ విద్యావేత్త శ్రీ ఎ. రాజేశ్వర్ సార్ తన సొంత ఖర్చులతో 113 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి నిష్క్రమించినప్పటికీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రేమను, సేవా భావాన్ని రాజేశ్వర్ సార్ మరోసారి చాటుకున్నారు. ఒకప్పుడు ఉపాధ్యాయుడిగా ఎంతో మందిని తీర్చిదిద్దిన ఆయన, నేడు విద్యార్థులకు అవసరమైన పాఠశాల బ్యాగులను అందించి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. రాజేశ్వర్ సార్ చేసిన ఈ ఉదార కార్యక్రమం సమాజంలోని ఇతర దాతలకు, పూర్వ విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని సభలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు. ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని మరికొందరు దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ముజకిర్ పాషా, మంగేల గ్రామ సర్పంచ్ బనక సతీష్, ఉప సర్పంచ్ దగ్గుల వీరేశం, ఎస్ఎంసి ఛైర్మన్ సాయినవేణి పద్మ, వార్డ్ మెంబర్ పసే రాజేశ్వరి, కండ్లపల్లి హెచ్ఎం వేణుగోపాల్, టి.ఆర్.టి.ఎఫ్ మండల అధ్యక్షులు నరేడ్ల భూమారెడ్డి, గొలనూ మధుసూధన్, గ్రామ కార్యదర్శి అజ్మీర వినోద్, ఉపాధ్యాయులు ఎర్రోళ్ల శాస్త్రి, సంతోష్ కుమార్, జమున, జితేందర్, గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని దాత శ్రీ ఎ. రాజేశ్వర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్ఆర్ఐలకు డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఉన్నత విద్యకు ప్రత్యేక అవకాశాలు

రాయికల్ ప్రభాతవార్త: సౌదీ అరేబియాలోని ఎన్ఆర్ఐల కోసం డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆన్‌లైన్ జూమ్ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్.వి. కె. రెడ్డి మరియు పలు విభాగాల డైరెక్టర్లు ప్రొ. డి . రబీంద్రనాథ్ సోలమన్, ప్రొ. పల్లవి కాబడే, ప్రొ. కె శ్రీదేవి, డా. వెంకటేశ్వర్లు పాల్గొని, ఎన్ఆర్ఐలకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్యా కోర్సులు, అర్హతలు, ఫీజులు, అడ్మిషన్లు, పరీక్షల విధానం తదితర అంశాలను స్పష్టంగా వివరించారు.ఎన్ఆర్ఐలు తమ నివాస దేశం నుంచే ఉన్నత విద్యను కొనసాగించే విధంగా డిగ్రీ, పీజీ, ఎంబీఏ తదితర ఉన్నత విద్యా అవకాశాలను వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో ఫీ మరియు పరీక్షల నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎన్ ఆర్ ఐ అడ్వైసరీ కమిటీ ఛైర్మన్ అంబాసిడర్ డా. బీ.ఎం.వినోద్ కుమార్, ఎన్ ఆర్ ఐ అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీ మంద భీమారెడ్డి ,సామాజిక కార్యకర్త శ్రీ మహేశ్ కే.పీ. , సౌదీ అరేబియాలోని సామాజిక సేవా కార్యకర్త శ్రీనివాస్ మచ్చ పాల్గొ న్నారు. ఎన్ఆర్ఐలకు కోర్సులు, అడ్మిషన్లు మరియు ఇతర వివరాలపై సహాయం అవసరమైతే మహేశ్ కే.పీ. +919032076267 మరియు శ్రీనివాస్ మచ్చ గారిని +966 541507276 సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సౌదీ అరేబియాలోని వివిధ తెలుగు సంఘాల ప్రతినిధులు మరియు ఎన్ఆర్ఐలకు విశ్వ విద్యాలయ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఆర్ఐలు డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కల్పించే ఈ ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ విద్య, వృత్తిపరమైన అభివృద్ధికి ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు.

సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌కు పౌర సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో నిరాధరణ కు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవా అవార్డు లభించింది.ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని టాస్క సమావేశ మందిరం లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, వారి సంఘ ప్రతినిధులకు పౌర సన్మానం నిర్వహించారు. 71 ఏళ్ళు నిండిన టాస్కా నేత ఎం. డి. యాకుబ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ జిల్లా అధ్యక్షులు మానాల కిషన్, రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు పాపన్న, ఎస్. జి. పి. ఏ. టి. జిల్లా అధ్యక్షులు పి. అశోక్ రావులు లు మాట్లాడుతూ కని పెంచిన తల్లి దండ్రులను జీవిత చరమాంకములో అండగా నిలువాల్సిన కొడుకులు, కూతుర్లు, కోడళ్ళు దూరం పెడుతున్న పరిస్థితుల్లో అలాంటి వృద్ధులకు అండగా 2017 నుంచి ఉంటూ ఇప్పటివరకు 649 మందికి పోషణ ఖర్చులు అందేలా హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో చూసిన సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యవర్గమ్ సేవా సంఘాలకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ భాదితులైన వృద్ధ తల్లి దండ్రులకు ఉచితంగా న్యాయ సహాయం, నిరాధరణ కు గురిచేస్తున్న కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు, వారసులకు కౌన్సిలింగ్ ఇస్తూ తిరిగి వారి తల్లి దండ్రులను ఆదరించేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు సూచనల్తో ఎదిగిన మా అసోసియేషన్ రాష్ట్ర స్థాయిలో నెంబర్ వన్ గా ఉత్తమ సేవా అవార్డు పొందడం ద్వారా మరెన్నో సేవలు అందించడానికి స్ఫూర్తి నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమం లో ట్రెసా రెవిన్యూ సంఘ జిల్లా అధ్యక్షులు ఎం. డి. వకీల్,మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్. దేశాయ్, టాస్క రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి,ఉమ్మడి జిల్లా యువజన సంఘాల జేఏసీ అధ్యక్షులు డి. భూమా చారి,మైనారిటీ నేతలు ఎం. డి. జాఫర్, ఎం. డి. ఇక్బల్, మహిళా సంఘాల జేఏ సీ జిల్లా నేతలు గంగము జలజ, చింత లక్ష్మి,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతనంగా నియమితులైన బిజెపి మోర్చా నాయకులకు సత్కారం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన నాయకులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బిజెపి జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చాల కమిటీల్లో పదాధికారులుగా నియమితులైన పలువురు నాయకులను శాలువాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల తిరుపతిరెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కర్నే నర్సింహారెడ్డి,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు ఉమేష్, యువమోర్చా జిల్లా కార్యదర్శి బొడ్డు మహేష్, కిసాన్ మోర్చా మీడియా కోకన్వీనర్ గోస్కుల మహేష్,కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఇత్తడి రాజిరెడ్డిలను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి నలవాల తిరుపతి,జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్,చేనేత సెల్ జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్,మండల ప్రధాన కార్యదర్శి మేళ్ల దాము, మండల ఉపాధ్యక్షుడు శెట్టి రవి,నాయకులు ముంజల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



మోరపల్లిలో 03 ఏళ్ల పిల్లలకు ప్రత్యేక గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రం2లో పోషణ మాస్థం సందర్భంగా శనివారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ లావణ్య ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా 0 నుండి 3 సంవత్సరాల వయస్సు గల నమోదు కాబడిన పిల్లల శారీరక ఎదుగుదల,బరువును నమోదు చేశారు.అనంతరం తీవ్ర పోషకాహార లోపం కలిగిన పిల్లల ఇళ్లను సూపర్‌వైజర్ సందర్శించి, వారి తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులకు పిల్లల ఆరోగ్య పరిరక్షణ ,పోషకాహారంపై పూర్తి అవగాహన కల్పించారు.ప్రతినెల రెండు సార్లు పిల్లల గ్రోత్ తీస్తూ,వయస్సుకు తగ్గట్లుగా వారు పెరుగుతున్నారా లేదా అనేది అంగన్‌వాడీ టీచర్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరారు.తగిన పోషకా హారాన్ని ఇంట్లోనే తయారు చేసి పిల్లలకు అందించాలని, ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రంలో లభించే బాలామృతం ప్లస్‌ను పిల్లల బరువుకు అనుగుణంగా ప్రతిరోజు తప్పనిసరిగా తినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంకోజు పద్మారాణి, పిల్లల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాత పత్రాలతో కొత్త మోసం

ఇసుక లారీ సీజ్, కేసు నమోదు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొలస గ్రామ శివారులో శనివారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన జగిత్యాల రూరల్ పోలీసులు,ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీని ఆపి విచారించారు.ఇసుక రవాణాకు సంబంధించి డ్రైవర్ వద్ద చెల్లుబాటు అయ్యే ప్రస్తుత ప్రభుత్వ అనుమతి పత్రాలు గానీ,కొత్త రసీదు గానీ లేవని గుర్తించారు.పోలీసుల విచారణలో డ్రైవర్ మంచిర్యాల జిల్లాకు చెందిన పానుగంటి రాజశేఖర్ గా వెల్లడైంది.గతంలో వినియోగించిన పాత ప్రభుత్వ రసీదును రీయూజ్ చేస్తూ, అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు నిందితుడు అంగీకరించాడు.దీంతో లారీ డ్రైవర్ తో పాటు వాహన యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉమాసాగర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ఉమాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,చెల్లుబాటు అయ్యే రసీదులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాత రసీదులను చూపి మోసపూరితంగా ఇసుకను తరలిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఇసుక రవాణాదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నియమాలను పాటిస్తూ, తగిన అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు .గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ ఇసుక తోడేళ్లపై నిఘా ఉంచామని,అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

అల్ఫోర్స్ విద్యార్థినికి జాతీయ స్థాయి పథకం

కొత్తపల్లి అక్టోబర్3(ప్రభాత వార్త)

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఖినేషనల్ కాంపిటీషన్ ఆన్ ఎస్సే రైటింగ్ ఇన్ ఫిజిక్స్(ఖి పోటీల్లో స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలకు చెందిన ఆంధ్రియ మదన్ జోస్(8వ తరగతి) జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి . ద్వితీయ బహుమతి సాధించింది . విద్యార్థిని అభినందన కు ఏర్పాటుచేసిన సభకు ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థిని ఆంధ్రియా ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలలో రెండో స్థానాన్ని గెలుచుకోవడం చాలా గొప్ప విషయమని స్ఫూర్తి దాయకమని అన్నారు న్యూఢిల్లీలో క్టోబర్ 2 నుండి 6వ తేదీ వరకు. జరగుతున్న ఐఏపీటీ జాతీయ మహాసభల (నేషనల్ కన్వెన్షన్) లలో నగదు బహుమతి ప్రశంసా పత్రాన్ని నిర్వాహకుల



ద్వారా విద్యార్థిని అందు కోనున్నట్లు వెల్లడించారు విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన విజయాలను నమోదు చేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్, ఉపా ధ్యాయులు మరియు విదా ర్థులు పాల్గొన్నారు..

విద్యుత్ ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన విజేందర్ రెడ్డి

ఎమ్మెల్యే గంగులను కలిసిన నూతన అధికారి

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన యుగేందర్ రెడ్డి, మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన విజేందర్ రెడ్డికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శాలువా కప్పి,పూల మొక్కను అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు. మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ



కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, పలువురు విధ్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంపత్ కుమార్ కి ప్రాణదాత అవార్డు ప్రధానం

. కరీంనగర్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ , పి.జి. కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి , అకాడమిక్ కోఆర్డినేటర్ బండి సంపత్ కుమార్ కు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసరా ప్రాణదాత 2026 అవార్డును ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. సంపత్ కుమార్ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో విద్యార్థులను రక్తదానం పట్ల ప్రోత్సహిస్తూ, తాను స్వయంగా 25 సార్లు ఆపద సమయంలో రక్తదానం చేసినందుకుగాను జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆసరా ప్రాణదాత అవార్డు గ్రహీత బండి సంపత్ కుమార్



ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏవో బి. శ్రావణ్ కుమార్, కామర్స్ విభాగాధిపతి మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపి కృష్ణ మరియు అధ్యాపక బృందం అభినందించారు

రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన

కొత్తపల్లి, అక్టోబర్3(ప్రభాతవార్త)

కొత్తపల్లి లోని రైతువేదిక లో రైతులకు వేసంగి ఆరుతడి పంటల అవగాహన కార్యక్రమాన్నీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కరీంనగర్ అదనపు కలెక్టర్ డా. ఆశ్విని తానాజీ ముఖ్య అతిథిగా హాజరై రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా యాసంగి సీజన్ లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా టీవిఆర్కె శాస్త్రవేత్త డా. పి. మధుకర్ రావు మాట్లాడుతూ, యాసంగిలో వరి పంటకు బదులుగా మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, వేరుశెనగ, కుసుమ, ఆముదం, కంది, పెసర, మినుము, శనగ తదితర పంటలను సాగు చేయడం ద్వారా పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించ వచ్చని తెలిపారు.ముఖ్యంగా జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగు విధానం ద్వారా ఖర్చులను తగ్గించడంతో పాటు, సమయాన్ని ఆదా చేసుకోవచ్చని రైతులకు వివరించారు. అలాగే నేల ఆరోగ్యం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పంటను ఎంపిక చేసుకోవాలని సూచించారు.మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కుసుమ, ఆముదం, కంది, పెసర, మినుము, శనగ, వేరుశెనగ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలు, వాటి ప్రయోజనాలు మరియు యాసంగి సీజన్‌కు



అనుకూలతపై రైతులకు అవగాహన కల్పించారు. యాసంగిలో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, పంటల వైవిధ్యీకరణ చేపట్టడం ద్వారా రైతులు సాగు ఖర్చులను తగ్గించుకుని, స్థిరమైన వ్యవసాయాన్ని చేపట్టవచ్చని టి ఆర్ వి కే శాస్త్రవేత్త తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి చతృనాయక్ మాట్లాడుతూ, యాసంగిలో తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నేల స్వభావం మరియు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోతపల్లి మండల వ్యవసాయ అధికారి సంతోష్ , ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ ఉద్యానవన శాఖ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా అభివృద్ధి చేస్తాం

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, ప్రభాతవార్త :

నగరంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి తెలంగాణలో కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం కృషి చేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.రూ.70 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ పనులు29వ డివిజన్‌లోని కిసాన్‌నగర్, మింగని వాడ ప్రాంతాల్లో యూఐడీఎఫ్ నిధులు రూ.70 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్‌తో కలిసి భూమిపూజ చేశారు.రూ.56 లక్షలతో మంచినీటి పైప్‌లైన్28, 29వ డివిజన్ల పరిధిలో హనుమాన్ దేవాలయం సమీపంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.56 లక్షలతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని మేయర్ తెలిపారు.చేపట్టిన అభివృద్ధి



పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను మేయర్ ఆదేశించారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కరీంనగర్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, గాజా రమా శివరాం, ఎన్నం లక్షి్మ ప్రకాష్, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



జి. దేవరాజన్‌కు ఏ ఐ ఎఫ్ బీ తెలంగాణ నేతల అభినందనలు.

కరీంనగర్, ప్రభాతవార్త :



కేరళ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియామకమైన జి. దేవరాజన్‌కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే . తేజ్ దీప్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో కేరళ అభివృద్ధి సాధించడంతో పాటు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా తెలంగాణలోనూ పార్టీ సిద్ధాంతాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్తూ, యువత, రైతులు, కార్మికులను భాగస్వాములను చేసి పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దుతామని వారు పేర్కొన్నారు.

దుర్గ నవరాత్రి ఉత్సవాలకు సీపీకి ఆహ్వానం



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్‌లోని ప్రముఖ టవర్ సర్కిల్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ను నిర్వాహకులు ఆహ్వానించారు.కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, యూత్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సీపీ కార్యాలయంలో గౌష్ ఆలం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ వివరాలను, కార్యక్రమాల షెడ్యూల్‌ను సీపీకి వివరించి, ఆహ్వానపత్రాన్ని అందించారు. ప్రతి ఏటా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో నగర ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

మూడపల్లిలో ఒకరికి డెంగ్యూ జ్వరం కరీంనగర్ ఆస్పత్రికి తరలింపు



చందుర్తి,అక్టోబర్ 03 ప్రభాతవార్త

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఒకరికి డెంగ్యూ జ్వరంసోకింది. గ్రామానికి చెందిన తమ్మల శ్రీలత అనే మహిళకు మూడు రోజుల క్రితం శ్వాసకోష సమస్య తో చికిత్స కోసం వేములవాడ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులసూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళగావైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం డెంగ్యూ పాజిటివ్ గా నిర్ధారించారని మండల వైద్యాధికారి డా, వేణుమాధవ్ తెలిపారు. శనివారం సిబ్బందితో కలిసి గ్రామాన్నిపర్యవేక్షి ంచిన అధికారులు, వైద్య సిబ్బంది జ్వరాల నివారణ చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వోలు శశికళ, మోహన్, హెచ్ ఈ ఓ ఆంజనేయులు,హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఎంఎల్ హెచ్ పి డా.విశ్వేశ్వర్, ఏఎన్ఎం పుష్ప, ఆశాలుస్రవంతి, అరుణ లు ఉన్నారు.

జాతీయ పురస్కారం అందుకున్న మహేందర్ కు ఘన సన్మానం

.జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో చాలా కాలంగా పోస్ట్ మాస్టర్ గా సేవలందిస్తున్న ఉకంటి మహేందర్ కు జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా శనివారం పలువురు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఊకంటి మహేందర్ కు ఇటీవల కాలంలో శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ జాతీయ సాహితీ సంస్కృతిక సామాజిక సేవ సంస్థ వారు 2026 సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉద్యోగ సేవ రంగంలో అయిన కనబరిచిన అంకిత భావంతో సహచర ఉద్యోగులకు అందిస్తున్న మార్గదర్శకాన్ని గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక మహానంది జాతీయ పురస్కారం అవార్డును అందించినట్లు వారు వెల్లడించారు. ఊకంటి మహేందర్ కు జాతీయ మహానంది అవార్డు రావడం జమ్మికుంట పట్టణానికి



గర్వకారణమని సందర్భంగా కొనియాడారు. రానున్న రోజుల్లో మరెన్నో పురస్కార అవార్డుల తోపాటు ఉద్యోగ రంగంలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, పల్లవి రికార్డింగ్ స్టూడియో అధినేత మరముల్ల ప్రభు, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని లతో పాటు

సోలార్ విద్యుత్ వాడకమే భవితకు రక్ష

కరీంనగర్ ట్రాన్స్‌కో ఎస్ఈ విజయేందర్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

భవిష్యత్ తరాల ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సౌర (సోలార్) విద్యుత్ వినియోగం వైపు మళ్లాలని కరీంనగర్ జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో 'శివ బాలాజీ సోలార్ ఏజెన్సీ' ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఈ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంప్రదాయ విద్యుత్ వనరులైన బొగ్గు, నీటి నిల్వలు భవిష్యత్తులో క్రమంగా అడుగంటి తీవ్ర ఇంధన సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రసాదించిన సూర్యరశ్మి తరగని సంపద అని, భూమి ఉన్నంత కాలం లభించే ఈ సౌరశక్తిని వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ కొరతను అధిగమించవచ్చని స్పష్టం చేశారు. సౌర విద్యుత్ వినియోగంపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పరిసరాల ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని ఆయన సూచించారు. ప్రజా ప్రయోజనార్థం ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని



చేపట్టిన శివ బాలాజీ సోలార్ ఏజెన్సీ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సదస్సులో పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో కౌన్సిలర్లు వర్ధినేని రవీందర్ రావు, గందె శ్రీనివాస్, సర్పంచ్ మల్లారెడ్డి, నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు, న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోరెడ్డి ్నశతన్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, రావుల వేణు, ప్రభాకర్, రామ్ రెడ్డి, ఏడి, కే. శ్రీనివాస్, ఏఈ ఎం. శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ తాళ్ల యాదగిరి, ప్రజలు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పొష్టిక ఆహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం

బిజెపి నాయకులు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

పొష్టిక ఆహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం అని బిజెపి నాయకులు అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవ సంకల్ప అభియాన్ లో భాగంగా జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు దొంతరవేణి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని అంకుషాపూర్,మడిపల్లి, నాగంపేట అంగన్వాడి సెంటర్లలో చిన్నారి విద్యార్థులకు,గర్భిణీ స్త్రీలకు పొష్టికాహారం, మంచి ఆహార పదార్థాలు అందించే విధంగా కృషి చేయాలని అంగన్వాడి టీచర్లను,ఆయాలను ఆశా కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గర్భిణులకు మా ఇంటి ఆడపడుచుల చీరలు గాజులు, పసుపు కుంకులతో సన్మానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో అన్ని అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కో ఆర్డినేటర్,



అంకుశాపూర్ సర్పంచ్ కవిడే కుమారస్వామి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, వేగ్గల సుమలత, మడిపల్లి సర్పంచ్ పసుల (మ్యాకమల్ల) తిరుమల, వెంకటేష్ సంపెల్లి సంపత్ రావు, కప్పల నరసయ్య, నాగపురి విక్రమ్,యు లింగమూర్తి, మిల్కూరి రాఘవరెడ్డి, ఎగ్గేటి శ్రీధర్, ఆవుల లక్ష్మ ణ్, మ్యాకమల్ల సురేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి

కమలాపూర్: ప్రభాత వార్త.

ఎవరి పరిసరాలను వారు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, స్వచ్ఛ కమలాపూర్ సాధనకు గ్రామస్తులందరూ కలిసి రావాలని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి పిలుపునిచ్చారు.స్వచ్ఛ కమలాపూర్ లక్ష ్యంగా గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న "ఊరు కోసం ఒక్కరోజు" శ్రమదాన కార్యక్రమం శనివారం 14వ వార్డులో 21వ వారాన్ని పూర్తి చేసుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బందితో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. రహదారులు ఊడ్చడం, మురికి కాలువలను శుభ్రం చేయడం, రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్త, ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ నిర్వహిస్తున్న ఈ శ్రమదాన కార్యక్రమం



అందరికీ ఆదర్శనీయమని, ఊరి బాగు కోసం అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, వార్డు సభ్యులు జన్ను భిక్షపతి, మార్క అశోక్, ఆవునూరి తిరుపతి, పిల్లి సతీష్, ఎండపెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, తుమ్మ రాజేష్, గంధసిరి భిక్షపతి, పుల్ల శ్రీనివాస్, తౌటం రవీందర్, రాజవీరు గ్యాస్ ఏజెన్సీ చైర్మన్ మాట్ల రాజవీరు, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు, గరుడ గణపతి భజన మండలి సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొడ్డుపల్లి సంపత్..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సమావేశం శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కరీంనగర్ జిల్లా

జమ్మికుంట పట్టణానికి చెందిన బొడ్డుపల్లి సంపత్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన సంపత్ ని అభినందించారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆరోగ్య మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

హుజూరాబాద్ వార్త



పీఆర్సీ ఫిట్మెంట్ వెంటనే ప్రకటించి అమలు చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్

కమలాపూర్: ప్రభాత వార్త

.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ నివేదికను తెప్పించుకుని ఫిట్మెంట్ ను వెంటనే ప్రకటించి అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కమలాపూర్ మండల శాఖ సర్వసభ్య సమావేశం శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు ఉజ్జేతుల రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, జిల్లా అధ్యక్షుడు బత్తిని శ్రీరామాంజనేయులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలనే ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 25ను వెంటనే సవరించాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, ఒక గదిని కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.పాఠశాల పని వేళల్లో ఉపాధ్యాయులకు వివిధ శిక్షణలు, ఆన్లైన్ యాప్ పనులు, బోధనేతర పనులు అప్పగించడం వల్ల బోధనకు ఆటంకం కలుగుతోందని, దీనివల్ల విద్యా నాణ్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పని వేళల్లో శిక్షణలు, ఆన్లైన్ పనులను వెంటనే నిలిపివేయాలని కోరారు.సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి వేతన స్కేలు అమలు చేయాలని, ఖాళీగా ఉన్న మండల విద్యాధికారులు, జిల్లా ఉప విద్యాధికారుల పోస్టులను ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి భర్తీ చేయాలని, విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, మండల ప్రధాన కార్యదర్శి లకుం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రగిరి లక్ష్మ య్య, జిల్లా కార్యదర్శి గొడిశాల రమేష్, శ్రీరాములు, మోహన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కండె రమేష్ ను సన్మానించిన ఎంపీ ఈటల రాజేందర్.

. ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట మండలం లక్ష్మ ణపల్లి గ్రామానికి చెందిన కండె రాజయ్య, రాధ దంపతుల కుమారుడు డాక్టర్ కండె రమేష్ ను పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి శ్రీ ఈటల రాజేందర్ శనివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ 85వ స్నాతకోత్సవంలో డాక్టర్ రమేష్ కు మైక్రోబయాలజీలో పీహెచ్.డీ పట్టా లభించింది. ఆయన ప్రొఫెసర్ సందీప్త బూర్గుల, మైక్రోబయాలజీ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో "సెప్సిస్ పురోగతిలో హాప్టోగ్లోబిన్ యొక్క వివిధ పాత్రలను అర్థం చేసుకోవడం అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం డాక్టర్ రమేష్ మైక్రోన్ లైఫ్ సైన్సెస్ హైదరాబాద్ సంస్థ వ్యవస్థాపకుడిగా, పరిశోధన, శిక్షణ, సైంటిఫిక్ వ్యవస్థాపకత రంగాల్లో సేవలందిస్తున్నారు. డాక్టర్ రమేష్ ఒక సాధారణ పేద రైతు కుటుంబం నుండి వచ్చి, తన విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ విద్యా సంస్థలలో తెలుగు మీడియంలో పూర్తి చేశారు. ఎన్నో కష్టాల మధ్య కూడా ప్రతిష్టాత్మక సి.ఎస్.ఐ.ఆర్ నీట్ పరీక్షలో ఆల్ ఇండియా 91వ ర్యాంకు సాధించి, గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, పేదరికాన్ని జయించి పీహెచ్.డీ వరకు ఎదిగిన డాక్టర్ రమేష్ కృషిని ఈటల రాజేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన జీవిత ప్రయాణం గ్రామీణ ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

ఉత్కంఠ భరితంగా పెద్దపల్లి పీఆర్‌టీయూటీఎస్‌ఎన్నికలు..

అధ్యక్ష, కార్యదర్శులుగా గండు కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్ విజయం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి శివారులోని రంగంపల్లి ఆరఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం రాత్రి పీఆర్‌టీయూటీఎస్ జిల్లా శాఖ ఎన్నికలు అత్యంత ఉత్కంఠభరిత వాతావరణంలో ముగిశాయి. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో సంఘం జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గండు కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాసులు ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల బరిలో మొత్తం నాలుగు ప్యానెళ్లు పోటీ పడడంతో ఉపాధ్యాయ వర్గాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఓటింగ్ ముగిసినంతరం అధికారులు లెక్కించిన ఓట్లలో.. అధ్యక్ష పదవికి పోటీ చేసిన గండు కృష్ణమూర్తికి 55 ఓట్లు రాగా, ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన కానుగంటి శ్రీనివాసుకు 49 ఓట్లు లభించాయి. అత్యధిక మెజారిటీ ఓట్లు సాధించిన వీరిద్దరితో పాటు వారి ప్యానెల్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 20 మంది జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, బి. ఆనంద్ రావులు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలను పూర్తి



చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పుల గం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు వివిధ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బాధ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



వేధింపులకు గురైతే

వెంటనే షీ టీమ్‌ను ఆశ్రయించాలి

షీ టీమ్ ఇంచార్జి ఎస్ ఐ లావణ్యమ్మదర్

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా షీ టీమ్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని షీ టీమ్ ఇంచార్జి ఎసఐ లావణ్య పేర్కొన్నారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో పెద్దపెల్లిలోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఇంచార్జి ఎస్ ఐ లావణ్య మాట్లాడ ారు. విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోక్సో చట్టం ఫ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లలపై పడే ప్రభావం, టీనేజ్ దశలో వచ్చే మార్పులు, ప్రవర్తనా నియమా వళి గురించి విద్యార్థులకు వివరించారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మో సాలు, యాంటీ డ్రగ్స్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. మహిళల రక్షణార్థం బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద షీ టీమ్‌లు నిరంతరం నిఘా వేసి ఉంటా యని చెప్పారు. ఆపదలో ఉన్నవారు 6303923700 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గో ప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో 100 / 112కు, ఆన్‌లైన్ మోసాలైతే 1930కి ఫోన్ చేయాలని కోరారు. ప్రయాణ వేళల్లో మహిళల భద్రత కోసం టిసేఫ్ యాప్ ఎంతగానో ఉపయో గపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. శ్రీనివాస్, ఉపాధ్యా యులు, షీ టీమ్ సభ్యులు మోనిక, స్నేహలత, సురేష్ పాల్గొన్నారు.



కార్మిక హక్కుల సాధన కోసం ఎఐటియుసి వైపే కార్మికులు నిలవాలి

సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త: కార్మిక హక్కుల సాధన కోసం ఎఐటియుసి వైపే కార్మికులు నిలవాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం స్పష్టం చేశారు. ఈనెల 9న జరిగే ఆర్టీసీ ఎన్నికల నేపథ్యంలో శనివారం గోదావరిఖని బస్ డిపో ముందు నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని దెబ్బతీసి కార్మికులను మోసం చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఆర్టీసీ విలీనంలో జాప్యం చేస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతోందని విమర్శిం చారు. కార్మికుల సమస్యలను పరిష్కరించే సత్తా కేవలం ఎంప్లాయీస్ యూనియన్‌కే ఉందని, రానున్న ఎన్నికల్లో బస్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం అందించాలని కోరారు. ఈ గేట్ మీటింగ్‌లో సిపిఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్, కార్పొరేటర్ మార్కాపురి సూర్య ప్రసంగించారు. వంగర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కాళిదాసు, జిల్లా సెక్రటరీ కొమ్మ కొమరయ్య యాదవ్, లక్ష్మణ్, కూకట్ల శ్రీనివాస్, ఎస్.ఎన్. రెడ్డి, ఎఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, రెణికుంట్ల ప్రీతం, ఆర్టీసీ జెఎసి నాయకులు శంకర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, ఎ.వి.ఆర్. రెడ్డి, కిషోర్, ఎం.ఎస్. రాణి, సృజన, శ్రీలత, భారతి, శిరీష, చారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కర్ర పూజతో దసరా సందడి షురూ

అమ్మవారి ప్రతిష్ఠాపనకు శ్రీకారం

గోదావరిఖని, ప్రభాత వార్త: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందడి గోదావరిఖనిలో మొదలైంది. అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠాపనకు భక్తులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తుండగా.. సంప్రదాయబద్ధంగా నిర్వహించే కర్ర (దండు) పూజలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా భద్రకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హనుమాన్‌నగర్ ప్రధాన చౌరస్తా వద్ద కర్ర పూజ నిర్వహించారు.అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముందు నిర్వహించే ఈ పూజలో భాగంగా కర్ర దండును ప్రత్యేకంగా అలంకరించారు. పసుపు, కుంకుమలు సమర్పించి, పూలదండలు, మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. నూతన వస్త్రాలు, నవధాన్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజించిన కర్ర దండును విగ్రహ ప్రతిష్ఠాపన వేదిక వద్ద ఏర్పాటు చేశారు.దసరా ఉత్సవాల నేపథ్యంలో గోదావరిఖని పట్టణంలోని పలు కాలనీల్లో అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠాపనకు వేదికలు సిద్ధమవుతున్నాయి. భవానీమాత భక్తులు వేదికల అలంకరణ పనుల్లో నిమగ్నమయ్యారు. పసుపు, కుంకుమలతో పాటు మామిడి తోరణాలతో వేదికలను అలంకరిస్తున్నారు. దీంతో కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమం సందర్భంగా భక్తులు జై భవాని నినాదాలు చేయడంతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. కార్యక్రమంలో భద్రకాళి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు మామిడి కుమార్, ధారా రాకేష్ చింటూ, బైరం వేణు, వెంకటేష్, రాము, యోగి, కుమార్, కొండ్ర శివవర్ధన్‌తో పాటు కాలనీవాసులు, భవానీమాత భక్తులు పాల్గొన్నారు.





పెద్దపల్లి వార్త



విద్యార్థుల హాజరు శాతం

పెంచేందుకు అల్పాహార పథకం...

సప్తగిరి కాలనీలో ప్రారంభించిన కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్

ఎన్టీపీసీ,ప్రభాతవార్త: సప్తగిరి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అల్పాహార పథకాన్ని స్థానిక కార్పొరేటర్ జంగాపల్లి రమాదేవి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తు న్న అల్పాహార పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పౌష్టికాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యంతో పాటు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యే వారి సంఖ్య పెరుగుతుందని కార్పొరేటర్ తెలిపారు.విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శోభ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శివాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలూ ఎంతో ముఖ్యం

గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్



పెద్దపల్లి, ప్రభాతవార్త: క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందు తాయని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పెద్ద పల్లి గాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువు తున్న అట్ల వినయ్ కుమార్ అండర్ 17 ఖో ఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అక్టోబర్ 14వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ లో జరుగనున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలకు అతడు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అట్ల వినయ్ కుమార్ మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు దరఖాస్తుల ఆహ్వానం

ఓదెల,ప్రభాతవార్త : ఓదెల గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూ మ్ ఇళ్ల మంజూరు కోసం అర్హులైన నిరుపేద లబ్ధిదారుల నుంచి దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు దారుడు ఓదెల గ్రామ పంచాయతీ పరిధికి చెందినవారై ఉండాలి. సొంత ఇల్లు లేదా ఇంటి స్థలం లేని నిరుపేద కుటుంబానికి చెందినవారై ఉండాలి. దరఖాస్తు తో జత పరచవలసినవి1. ఆధార్ కార్డు జిరాక్స్ 2. రేషన్ కార్డు జిరాక్స్ 3. ఓటర్ కార్డు జిరాక్స్ 4. ఆదాయ ధృవీకరణ పత్రం 5. పాస్‌పోర్ట్ సైజు ఫొటో దరఖాస్తు దారుడు 5 అక్టోబర్ 2026 సోమవారం సాయంత్రం 5 గంటల లోపల ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించాలి. నిర్ణీత గడువు అనంతరం వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని ఎంపీడీవో అనిల్ రెడ్డి స్పష్టం చేశారు.



సింగరేణి సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?

కేటీఆర్ సభలో కార్మికుల గళం వినిపించేందుకు టీబీజీకేఎస్ సన్నాహాలు

మెడికల్ బోర్డుల జాప్యం.. లాభాల వాటాపై అనుమానాలు

జెన్కో బకాయిలు.. కార్మికుల ఇంటి నిర్మాణంపై డిమాండ్లు

కొత్త గనులు, ఆధునిక యంత్రాలపై టిఎస్ బొగ్గు గని కార్మిక సంఘం దృష్టి



గోదావరిఖని, ప్రభాత వార్త: సింగరేణి కార్మికులకు ఏళ్లుగా ఎదురవుతున్న సమస్యలు ఎప్పుడు పరిష్కారమవుతాయి? మెడికల్ బోర్డుల ప్రక్రియ ఎందుకు ఆలస్యమవుతోంది? సంస్థకు రావాల్సిన వేల కోట్ల బకాయిలు పేరుకుపోతున్నా వాటి విడుదలకు శాశ్వత పరిష్కారం ఎందుకు కనిపించడం లేదు? లాభాలు వచ్చినప్పుడు వాటాలో కార్మికులకు దక్కే ప్రయోజనం ఎంత? పెర్క్స్, అలవెన్సులపై ఆదాయపన్ను భారాన్ని తగ్గించే చర్యలు ఎప్పుడు? ఈ ప్రశ్నలే టీబీజీకేఎస్ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి.గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో శనివారం కేటీఆర్ సింగరేణి సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు. కేటీఆర్ నాయకత్వంలో జరగనున్న సింగరేణి సభను విజయవంతం చేయడంతోపాటు, సభలో కార్మికుల సమస్యలను ప్రధానంగా ప్రస్తావించే అంశాలపై నాయకులు చర్చించారు.సింగరేణిలో మెడికల్ బోర్డుల నిర్వహణకు సంబంధించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు ప్రస్తావించారు. బోర్డుల ప్రక్రియ వేగవంతం కాకపోవడంతో అర్హత ఉన్న కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో బోర్డులు నిర్వహించి కార్మికులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించాలని నిర్ణయించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంస్థ వాస్తవ లాభాల ఆధారంగా కార్మికులకు లాభాల వాటా అందించాల్సిన అవసరాన్ని సమావేశంలో చర్చించారు. సంస్థ ఆర్థిక ఫలితాల్లో కార్మికుల శ్రమ కీలకమని, అందుకు అనుగుణంగా లాభాల వాటా అందించాలనే అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పేర్కొన్నారు. అలవెన్సులు, పెర్క్స్‌పై విధిస్తున్న ఆదాయపన్ను నుంచి మినహాయింపు కల్పించాలనే డిమాండ్‌ను కూడా ప్రస్తావించారు.సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం, జెన్కో నుంచి రావాల్సిన బకాయిల అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. దాదాపు రూ.60 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. బకాయిలు పేరుకుపోతే సంస్థ ఆర్థిక స్థితిపై ప్రభావం పడే అవకాశం ఉందని, కార్మికుల ప్రయోజనాలకూ ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.సింగరేణి గనుల్లో అవసరమైన ఆధునిక యంత్రాలు, పనిముట్ల కొనుగోలు చేపట్టాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. ఉత్పత్తి, భద్రత, కార్మికుల పనితీరును దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవాలని కోరారు. అంతేకాకుండా సంస్థ భవిష్యత్తు, ఉపాధి అవకాశాలను కాపాడేందుకు కొత్త గనుల ప్రారంభంపై దృష్టి పెట్టాలని చర్చించారు. కార్మికులకు సొంత ఇంటి నిర్మాణానికి మద్దతుగా పథకాలను అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు.సింగరేణి సమస్యలపై కేవలం సమావేశాలు, ప్రకటనలకే పరిమితం కాకుండా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొన్నారు. కేటీఆర్ సభను కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు.సన్నాహక సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి, సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, కోర్ కమిటీ సభ్యులు చెల్పూరి సతీష్, బడికిల సంపత్, ఆయిలి శ్రీనివాస్, మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్, బండి రమేష్, బడతల సమ్మయ్య, జాఫర్, దేవ శ్రీనివాస్, దూత శేషగిరి, అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.




పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి సంతోష్ కుమార్ యాదవ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని నియోజకవర్గ ఇంచార్జీ టిఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సమితి) సంతోష్ కుమార్ యాదవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని రెడ్డి కాలనీలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నియోజకవర్గ ఇంచార్జీ సంతోష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో... పార్టీ బలోపేతం, నాయకులు, కార్యకర్తల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల్లోనే ఉండాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... అందరి సహకారం, సమన్వయంతో హుజూరాబాద్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు బుర్ర నటరాజ్, పట్టణ అధ్యక్షులు కోరపల్లి సురేష్, వేముల మాధవి, రొంటల రాజ్‌కుమార్, బింగి కార్తీక్, జంపాల రితేష్, కోర్నే ధర్మారెడ్డి, బండ అశోక్, జి. కిరణ్, అంబాల హరీష్, నీలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్న హిమ్మత్నగర్ వాసి.

వీణవంక, ప్రభాత వార్త:వీణ వంక మండలం హిమ్మతనగర్ గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ లకాకుల శ్రీనివాస్ కు సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ వారు నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటో పోటీలలో శాప్ హెమ్ రిబ్బన్ అవార్డు,వేయి రూపాయలు నగదును అందుకోవడం జరిగింది.ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ప్రధానోత్సవములో భాగంగా సాప్ ఫౌండర్ ఎం.సి శేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకోవడం జరిగింది.గత 16 ఏళ్లుగా వెడ్డింగ్ ఫోటో గ్రఫీలో రంగములో అనుభవం కలిగిన శ్రీనివాస్ మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు చేర్చినందుకు గాను వీణవంక మండల అధ్యక్షుడు సంగెం మోహన్ తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.శ్రీనివాస్ జాతీయ అవార్డును అందుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.





కోతుల బెడద నుండి కాపాడాలని వినతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణంలో విపరీతంగా ఉన్న కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని కి శనివారం బిసి జేఏసి నాయకులు వినతి పత్రము అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టణ ప్రజలు కోతుల బెడద మూలంగా అనేక ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ప్రాణ భయంతో తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని, ప్రతి రోజు పట్టణంలో ఏదో ఒక చోట కోతుల వల్ల గాయపడ్డ వారు ఉన్నారని అన్నారు. వెంటనే మున్సిపాలిటీ స్పందించి ప్రజలను కోతుల బాధ నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న, మహిళా కార్యదర్శి దేవసాని ప్రియదర్శిని, ఇప్పకాయల సాగర్, మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, రామ్ సారయ్య, దాట్ల ప్రభాకర్, పోగు సమ్మయ్య పాల్గొన్నారు.

అంగన్ వాడిలో బిజెపి సంకల్ప్ అభియాన్



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా 23వ వార్డులో అంగన్ వాడి కేంద్రంలో పనిచేసే అంగన్ వాడి టీచర్లను, ఆశా కార్యకర్తలను శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో పిల్లలకు అందుతున్న సేవల తీరును పరిశీలించి, చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. అంగన్ వాడి సిబ్బంది పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను ఆయన అభినందించారు. సమాజంలో బలహీన వర్గాలు, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్ వాడి కేంద్రాలు వేదికగా మారుతున్న తీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ 10వ వార్డు కౌన్సిలర్ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కొలుగురి సుమలత, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్, అంకటి వాసు, బొడిగ రాధ, రాజేష్ ఖన్నా, వీరయ్య, రామచంద్రం, విజయ్, కృష్ణ, ఐలయ్య, టీచర్ కోటోజు జ్యోతి రాణి, అన్నపూర్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త





మున్సిపల్ సాధారణ నిధులతో డ్రైన్ పనులకు శ్రీకారం

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, చొప్పదండి మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి డ్రైన్ నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరమండ్ల మానస గంగయ్య, 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు కలిసి డ్రైన్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డ్రైన్ నిర్మాణంతో మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో పోరాం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, 7వ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్తో పాటు ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన రామడుగు సర్పంచ్



రామడుగు, ప్రభాతవార్త :| పభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి యొక్క నివాసంలో శనివారం నాడు రామడుగు గ్రామ సర్పంచ్ ఎండి మొయిజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి, సత్కరించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కి నిధులు కేటాయించి సహకరించాలని వేడుకున్నారు.

గీర్వాణి విద్యాలయంలో చదువుతున్న విద్యార్థికి విద్యా ఫౌండేషన్ వారి ఆపన్న హస్తం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో శనివారం నాడు తల్లిదండ్రులకు దూరమైన 1 వ తరగతి చదువుతున్న మారంపల్లి విశ్వక్ సేన విద్యార్థికి అండగా విద్యా ఫౌండేషన్ వారు అతని చదువు నిమిత్తము ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యా ఫౌండేషన్ నిర్వాహకులు పచ్చునూరి తిరుపతి మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దీనికి గీర్వాణి విద్యాలయం చైర్మన్ కొండ గంగయ్య ఆ విద్యార్థి పాఠశాల రుసుమును తగ్గించి తన వంతు బాధ్యతను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి తిరుపతి, రాజేష్ పవార్,పైడ మహేష్,బొద్దుల వెంకటేశం, శ్యామల వెంకటేశం, మునీందర్ గీర్వాణి పాఠశాల ప్రిన్సిపల్ కొండ కిరణ్ కుమార్, ఇన్ ఛార్జ్ సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట పాఠశాలలో టీచర్లను నియమించాలి

మాజీ సర్పంచ్ దుమ్ము ఆనంద్

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం రామన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని మాజీ సర్పంచి దుమ్ము ఆనంద్ అన్నారు. గ్రామంలో ఏడు తరగతులకు నలుగురు ఉపాధ్యాయులు ఉండగా విద్యార్థులు తక్కువగా ఉన్నారని ఇద్దరు ఉపాధ్యాయులను మండల అధికారులు ఇతర పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపారని వెంటనే అట్టి టీచర్ల ను వెనక్కి తెప్పించాలని డిమాండ్ చేశారు.నెల రోజుల క్రితం



ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైన డిప్యూటేషన్ పై వెళ్లిన ఇద్దరి ఉపాధ్యాయులను తిరిగి నియమించాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆనంద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఆదిలక్ష్మి ,ఉప సర్పంచ్ వేణు. వార్డు సభ్యులు సునీత. బాబు తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార సంకల్ప సభ ను విజయవంతం చేయండి

బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కట్కూరు శంకర్

చందుర్తి : ప్రభాతవార్త

అదిలాబాద్ లో జరిగే బహుజన రాజ్యాధికార సంకల్ప సభను విజయవంతం చేయాలని. దేశంలో మెజారిటీ ప్రజలైన బిసి ల వెనుకబాటుకు కాంగ్రెస్. బిజెపి. బిఆర్ఎస్ పార్టీలే కారణమని బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కట్కూరి శంకర్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షిరాం 20వ వర్ధంతి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ లో జరిగే వర్ధంతి సభ కి వేలాది గా పార్టీ కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కాంగ్రెస్. బిజెపి బిఆర్ఎస్ పార్టీ లు బిసిలను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. విద్య ఉద్యోగ రాజకీయాల్లో తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. రాజ్యాంగం అమలు అయిన నుండి నలభై మూడు ఏండ్ల పాటు బిసి లకు ఏ రంగం లో కూడ రిజర్వేషన్లు అమలు కాకుండ కుట్ర చేసిన మనువాద పార్టీ లు కాంగ్రెస్. బిఆర్ఎస్. బిజెపిలు అని అన్నారు. కాన్షీరామ్ పోరాటం వల్ల మండల్ కమీషన్ అమలు అయ్యిందని తద్వారా బిసిలకు రిజర్వేషన్లు అందాయని అన్నారు. రాజకీయాల్లో సమాన అవకాశాలు ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకున్నారు అన్నారు. అందుకే కాన్షీరాం



బిఎస్పీ ని పెట్టి జనాభా ప్రాతిపదికన టికెట్లు ఇచ్చారని అన్నారు. కనీసం పంచాయితీ కి కూడ ఎన్నిక కానీ బిసిలను చట్టసభలకు పంపిన నాయకుడు కాన్షీరాం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలను చట్టసభల్లోకి పంపాలనే లక్ష్యంతో బీఎస్పీ పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్.బిఆర్ఎస్.బిజెపి లను రాజకీయంగా సమాధి చేయలని పిలుపునిచ్చారు. నెరళ్ల దళితులకు కెటిఆర్ అన్యాయం చేస్తే , కాంగ్రెస్ బిజెపి లు వారిని రాజకీయంగా వాడుకొని వారు అధికారం లోకి వచ్చాక కూడ వారికి న్యాయం జరుగలేదని అన్నారు. బీఎస్పీ ద్వార మాత్రమే సమాజం లో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్. లింగాల శంకర్. గసికంటి అరుణ్. ఎనుగందుల సతీష్. లింగాల రవి తదితరులు పాల్గొన్నారు,

పిఆర్టియు చందుర్తి మండల కార్యవర్గం

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండల పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పుప్పాల శ్రీనివాస చారి.ప్రధాన కార్యదర్శి గా పల్లెవేణి రమేష్.అసోసియేట్ అధ్యక్షులు గా కైరి లింగయ్య.గుడెల్లి ప్రకాష్ మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా నాయిని రజిత, యాస శ్రీలత ఉపాధ్యక్షులు గా గుండేటి రవీందర్. ఏరువ రమేష్ మహిళా ఉపాధ్యక్షులు గా జక్కని మమత.పత్తిపాక లక్ష్మి ,కార్యదర్శి గా గంగనర్సయ్య.కారం రాజ్ కుమార్ మహిళా కార్యదర్శి గా వంగ శ్రీలత.సంయుక్తరాణి ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారి గా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిట్నేని శ్రీకాంత్ రావు వ్యవహరించారుఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ .రాష్ట్ర బాధ్యులు చిప్ప యాదగిరి.గుర్రం మల్లారెడ్డి.మానువాడ శంకర్ జువ్వాడి అనిల్ కుమార్.మాడిశెట్టి మహేష్.





కొడకంటి తిరుపతి. కైరీ లింగయ్య హాజరయ్యారు. నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

బోయినపల్లి పి ఆర్ టి యు మండల కార్యవర్గ ఎన్నిక

బోయిన్ పల్లి ప్రభాత వార్త

టీ ఎన్ జీ ఓ భవన్ కరీంనగర్ లో జరిగిన బోయినపల్లి పి ఆర్ టీ యు మండల సర్వసభ్య సమావేశము నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల అధ్యక్షులు; ఎరువ రఘునాథ్ , ప్రధాన కార్యదర్శి: రాచకొండ మధుకర్ రావు అసోసియేట్ అధ్యక్షులు: శ్రీ టి శ్రీనివాస్,మహిళా అసోసియేట్ అధ్యక్షులు: శ్రీమతి డి పద్మజ, ఉపాధ్యక్షులు: కె రాజేందర్ ఉపాధ్యక్షురాలు : ఎ ప్రణిత కార్యదర్శి : వి శ్రీకాంత్ రెడ్డి మహిళా కార్యదర్శి : జి లావణ్య.జువ్వాడి అనిల్ రావు ఎలక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించారు.ఎన్నికల పరిశీలకులు గా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆలూరి ఆనందరావు అధ ప్రసాద్ ఉన్నారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు రావు, రాజశేఖర్, లావణ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ గార్లు ఉన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన





కార్యవర్గాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాస రావు ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ , గౌరవ ఉపాధ్యాయ శాశనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలో జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు త్వరితగతిన మంజూరు చేయాలని అదేవిధంగా రైల్వే పాసులను మంజూరు చేయాలని కోరారు. ఎవరైనా అర్హులైన జర్నలిస్టు అకాల మరణం చెందితే 15 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల



స్థలాలు ప్రభుత్వం ఇంకా కూడా ఇవ్వలేదని తక్షణమే జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక కమిటీ వేసి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు జర్నలిస్టు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



యువ వికాసం లోన్లు ఎలాంటి పైరవి లేకుండా ఇవ్వాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ వికాసం లోన్ లను ఎలాంటి పైరవీలు లేకుండా నిరుద్యోగ బిసి యువకులకు ఇవ్వాలని కోరారు. బీసీ యువత నిరుద్యోగం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వారికి వ్యాపార రంగంలో అవకాశం కల్పించి లోన్ల ను విడుదల చేసి ఇవ్వాలని కోరారు.

కోరెం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని కోరెం లో నూతనంగా నియామకమైన ఫ్యాక్స్ చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



దేశంలో రాష్ట్రంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో ముందుకు అన్ని రంగాలలో వెళుతుందని తెలిపారు.దేశ అభివృద్ధి లక్ష్యంగా బిజెపి పార్టీ ఎంతో గాను ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు.భారతదేశాన్ని ప్రపంచ పటంలో ముందు వరసలో నిలబెట్టే విధంగా బిజెపి నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

6న ఎంఎస్ఎఫ్ జాతీయ సదస్సు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్,అర్బన్ మండల అధ్యక్షులు ఎడిపల్లి శేఖర్ ఆధ్వర్యంలో సెకండ్ బైపాస్ రోడ్డులోని వివేకానంద కళాశాలలో ఎంఎస్ఎఫ్ జాతీయ సదస్సు పోస్టర్ను ఆవిష్కరించారు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ విద్యార్థిని, విద్యార్థుల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆవునూర్ ప్రభాకర్ మాదిగ, వేములవాడ అర్బన్, రూరల్ ఇన్చార్జి సామల్ల ప్రతాప్, గుడిసె అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ సర్వము అభివృద్ధి

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి

మంథని యువకుల పాదయాత్రకు మద్దతు, ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు



ముత్తారం, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో పయనించాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, మంథని అభివృద్ధి కోసం పుట్ట మధుకర్ మళ్లీ ఎమ్మెల్యేగా గెలవాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ సీఎంగా కావాలని, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మళ్లీ అసెంబ్లీకి వెళ్లాలని ఆకాంక్షి స్తూ మంథని యువకులు చేపట్టిన పాదయాత్ర శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. గజ్వేల్ వద్ద కొనసాగుతున్న ఈ పాదయాత్రకు బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారం మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ, ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్రావు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. అనంతరం పాదయాత్ర చేస్తున్న మంథని యువకులు జెన్ని పాల్, గొర్ల వెంకటేష్, కొండ వెంకటేష్‌లతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, మంథని నియోజకవర్గం మళ్లీ అభివృద్ధి చెందాలంటే పుట్ట మధుకర్ రూపంలో సమర్థుడైన నాయకుడు అవసరమని వారు స్పష్టం చేశారు.

ఈ నెల 5న ముత్తారం మండల యాదవ సంఘం సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త:

ఈ నెల 5న ముత్తారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగనుందని మండల అధ్యక్షుడు కాసు తిరుపతి యాదవ్ తెలిపారు. శనివారం ముత్తారంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల కేంద్రంలోని వెంకటలక్షి మ్మ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఉంటుందన్నారు. మండలంలోని యాదవ సంఘం సభ్యులు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు బక్కతట్ల కుమార్ యాదవ్, చెలకల




జితేందర్ యాదవ్, పెగడ కుమార్ యాదవ్, నూనెటి కృష్ణ యాదవ్, తాత బాలు యాదవ్, జంగ కుమార్ యాదవ్, సింగనవేన సదయ్య యాదవ్, అంబటి చంద్రమోళి యాదవ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీగా కొమురోజు సురేష్

నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు

మంథని ప్రభాతవార్త:

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీగా మంథని పట్టణానికి చెందిన కొమురోజు సురేష్ ను జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ నియమించినట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పండ్రాల రాజు తెలిపారు. ఈ మేరకు శనివారం మంథని పట్టణంలో కొమురోజు సురేష్ కు జిల్లా అధ్యక్షుడు రాజు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొమురోజు సురేష్ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పండ్రాల రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సమాచార హక్కు చట్టం (ఆర్ టీ ఐ) ప్రతి సామాన్య పౌరుడి హక్కు అని ఈ హక్కును ప్రజలు సక్రమంగా వినియోగించు కోవడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన వివిధ సమస్యలు, ప్రభుత్వ పరమైన సమాచారం, ప్రజలకు సంబంధించిన అవసరమైన వివరాలను పొందే అవకాశం ఉంది" అని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు తమ సమస్యలను తమ కమిటీ దృష్టికి తీసుకువస్తే, కమిటీ తరఫున సంబంధిత అధికారులకు లేఖలు అందజేసి, సమస్యల పరిష్కారం కోసం చట్టపరమైన మార్గాల్లో బలంగా కృషి చేస్తామని తెలిపారు.అతి త్వరలోనే జిల్లా, నియోజకవర్గాలు, మండలాలు మరియు గ్రామ స్థాయిలో జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, ప్రజల్లో



సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.అక్టోబర్ 7న సమాచార హక్కు చట్టం, 2005 ఆవిర్భావ దినోత్సవం,అవగాహన సదస్సును హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు మీకు పరిచయం ఉన్న వ్యక్తులు, దాతలు, సంస్థలు ఈ కార్యక్రమానికి సహాయం చేయడానికి ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఉంటే, వారికి కూడా ఈ కార్యక్రమం గురించి తెలియజేసి, తమకు సాధ్యమైన మేరకు సహాయ సహకారాలు అందించేలా ప్రోత్సహించాలనే సురేష్ తెలిపారు.

రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమ మట్టి తవ్వకాలపై విజిలెన్స్ కు ఫిర్యాదు

మంథని ప్రభాతవార్త:

మంథని డివిజన్ రామగిరి మండలం ఆదివారంపేట గ్రామ సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు, చెట్ల నరికివేత జరుగుతోందంటూ మంథనికి చెందిన పుట్ట ముకేష్ తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగానికి ఫిర్యాదు చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారంపేట రిజర్వ్ ఫారెస్ట్ లో మెఘా ఇంజనీరింగ్ సంస్థ సంబంధిత అనుమతులు లేకుండా భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరిపి, చెట్లను తొలగించి తరలిస్తోందని, సింగరేణి ఓసీ2, ఓసీ3 పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఓబీ మట్టిని తరలిస్తున్నారని, ఈడీ మైన్స్ అండ్ జియాలజీ, పెద్దపల్లి అధికారుల సహకారంతో ఈ తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపణ, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సింగరేణి బ్లాస్టింగ్ ద్వారా తొలగించిన, బొగ్గు కలిసిన నాసిరకం మట్టి (గ్రావెల్) ను రోడ్డు నిర్మాణం, స్ట్రెంతెనింగ్ పనులకు వాడుతున్నారని, ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక సబ్ కాంట్రాక్టర్ ను నియమించి, అనుభవం లేని వారితో పనులు చేయిస్తూ నాణ్యతా ప్రమాణాలు, టెండర్ నిబంధనలు



ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఇంజనీరింగ్, మైనింగ్, అటవీ శాఖ అధికారుల పాత్రపైనా సమగ్ర విచారణ జరపాలని, అక్రమంగా తరలించిన మట్టి, తొలగించిన చెట్లకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని, బాధ్యులైన సంస్థలు, అధికారులు, కాంట్రాక్టర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

మంథని వార్త



పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా అందె రవి

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం గుంజపడుగు గ్రామ పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా అందె రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పెద్దపల్లి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అందె సదానందం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా అందె రవి, ఉపాధ్యక్షుడిగా బండి ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా ఆవిడపు రాజేశం, కోశాధికారిగా దుస్స శేఖర్, సంయుక్త కార్యదర్శిగా మాటేటి సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా బరిబద్దుల రాకేష్, గౌరవ అధ్యక్షుడిగా బరిబద్దుల రమేష్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా బండి రాయమల్లు, పినగాని రాజేశం, బండి రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా వంగ ఓదెలు, బరిబద్దుల రమేష్, దుస్స సునీల్, ఆవిడపు సంపత్, చౌటపెల్లి నటరాజ్, పినగాని రవికుమార్, గాదె రమేష్, దుస్స అశోక్, కొండి సాగర్, బరిబద్దుల రాజారాం, బండి మల్లేష్, అందె తిరుపతి, బరిబద్దుల అఖిల్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల పోచం, నల్ల శ్రీనివాస్, బరిబద్దుల వైకుంఠం, ఆవిడపు గట్టయ్య, రాపెల్లి శంకరయ్య, బండి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



.రామగిరి ఖిల్లా పై చోటు చేసుకున్న పరిణామాలపై విచారణ చేపట్టాలి

బిజెపి జిల్లా నాయకుడు మొలుమూరి శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త

చారిత్రక రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై తక్షణమే విచారణ చేపట్టాలని బిజెపి జిల్లా నాయకుడు మొల్మూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు . శనివారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇటీవల కొంతమంది వ్యక్తులు జెండాలు ఏర్పాటు చేయడం, పూజా కార్యక్రమాలు నిర్వహించడం, జంతుబలి ఇచ్చినట్లు, అలాగే కొన్ని ప్రాంతాల్లో తవ్వకాలు చేపట్టినట్లు సమాచారం వెలువడుతోందనీ, చారిత్రక ప్రాధాన్యత కలిగిన రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇటువంటి కార్యకలాపాలు ఎవరి అనుమతితో నిర్వహించబడ్డాయనీ, ఎవరు నిర్వహించారనీ, వీటి వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే విషయాలపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నామనిరామగిరి ఖిల్లా మన ప్రాంతానికి చెందిన చారిత్రక వారసత్వ సంపద. ఇటువంటి చారిత్రక ప్రదేశాల్లో అనుమతులు లేకుండా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పరిణామాలపై సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే, రామగిరి ఖిల్లా పరిరక్షణతో పాటు ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని లేని ఎడల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ

పెగడపల్లి, ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతున్న ఏడు మోటలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈరవేణి రాజమల్లు సతీమణి ఈరవేణి లక్షి్మకి వైద్య చికిత్స కోసం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. అనారోగ్యంతో బాధపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఎల్ఓసీ మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ ఓ సి నీ శుక్రవారం పెగడపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కడారి తిరుపతి లక్షి్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కడారి తిరుపతి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అండగా



నిలుస్తోందన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు మ్యాక సుధాకర్‌రెడ్డి, సంధి మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, కుమార్ నాయక్, పెంజర్ల మహేష్, సలిందుల రవి, ఈరవేణి రమేష్, చిలువేరి శ్రీనివాస్, మేక అనంతరెడ్డి, ఓరుగల కొమరయ్య, ఉమ్మెత్తుల

పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

పెగడపల్లి, ప్రభాతవార్త:

సుద్దపెల్లి ఉన్నత పాఠశాలకు 2018-19 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు సాంకేతిక వసతులు కల్పించారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో మూడు కంప్యూటర్ సిస్టమ్స్, ఒక ఎలక్ట్రిక్ బెల్, మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్లను పాఠశాలకు అందజేశారు.పూర్వ విద్యార్థి కాల్వ సంజయ్ తన పుట్టినరోజు సందర్భంగా ఒక కంప్యూటర్‌ను బహూకరించగా, లాల్చవుల మధుకర్ తన తండ్రి జ్ఞాపకార్థం మరో కంప్యూటర్‌ను అందజేశారు. మరో కంప్యూటర్‌ను బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమకూర్చారు.ఈ పరికరాలను గ్రామ సర్పంచ్ ఐతరవేని లక్ష్మణ్,



ప్రధానోపాధ్యాయురాలు లింగంపల్లి శాంతమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ షబానా, సీనియర్ ఉపాధ్యాయుడు తీగల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మారుతి, లక్షి్మరాజం, గంగాధర్, మల్లేశం, పద్మజ, ఫిరదోస్ తదితరుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు.

మృతుల కుటుంబాలకు కొప్పుల ఈశ్వర్ పరామర్శ

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాజారాంపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ సాయి గణేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఐతుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లల తిరుమల్ సతీమణి లావణ్య చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామానికి చెందిన పలుమారు లచ్చవ్వ కుటుంబాన్ని పరామర్శించారు.నందగిరి గ్రామంలో ఇటీవల మృతి చెందిన సుదగోని చంద్రయ్య గౌడ్, సదగోని అంజయ్య గౌడ్, మారంపల్లి శ్రవంతి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాములపల్లె గ్రామ సర్పంచ్ అమిరిశెట్టి మల్లారెడ్డి తండ్రి రాములు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించారు.బతికెపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గడ్డం మధు కుటుంబాన్ని, ఇటీవల మృతి చెందిన బాలసాని రవిగౌడ్ కుటుంబాన్ని



పరామర్శించారు. సుద్దపెల్లి గ్రామంలో మృతి చెందిన సిద్దుల నర్సవ్వ, అలువాల రాజేశం కుటుంబాలను కూడా పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పెగడపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు ఇరుగురాల ఆనందం, తాటిపర్తి శోభారాణి, గాజుల గంగాధర్, నగపత్ తిరుపతి నాయక్, వెల్మ సత్యనారాయణ రెడ్డి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోపాలరావుపేటలో ఉచిత వైద్య శిబిరం

ఎండపల్లి ప్రభాతవార్త

ధర్మారం మండలం గోపాలరావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నంది మేడారం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్నాయని గ్రామ సర్పంచ్ శ్రీమతి శంకసాని సౌజన్య, అభ్యర్థన మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో జ్వర పీడితులు మరియు చిన్న చిన్న రుగ్మతలతో బాధపడుతున్న వారికి డాక్టర్ శ్రీమతి జ్యోతి వైద్య సేవలు అందించారు. మలేరియా, డెంగీ లక్షణాలున్న వారికి రాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారి ఇళ్లలో మరియు పరిసరాలలో పైరిత్రం స్ప్రే చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బంది శానిటేషన్ పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, సర్పంచ్ శంకసాని సౌజన్య, ఉప సర్పంచ్ భారత స్వామి,



పంచాయతీ కార్యదర్శి కె. సంతోష్ కుమార్, ఎంపీహెచ్ఈఓ పి. నరసింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు శ్రీమతి జయ, జి. జీవరాణి, హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను సద్వినియోగించుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్.

ధర్మపురి, ప్రభాతవార్త

.ధర్మపురి పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను సద్వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ సూచించారు. హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో ఈ నెల 5 నుండి 7 వరకు ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా,వాటికి సంబంధించి వాల్ పోస్టర్ ను జగిత్యాల రోటరీ క్లబ్ ఛార్టర్డ్ ప్రెసిడెంట్ మంచాల కృష్ణ,స్థానిక నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ ధ్యాన సాధన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే మంచాల కృష్ణ మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ప్రపంచంలోని 170 దేశాల్లో ఉచిత ధ్యాన శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.



ధర్మపురిలో క్షేత్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో 3 రోజుల పాటు సాయంత్రం 5.30 గం.నుండి 7 గం.వరకు నిర్వహించనున్న ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ ఒక అవకాశం గా భావిస్తూ, సద్వినివించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీపిరిశెట్టి రాజేష్,చిలుముల లక్ష్మణ్, జక్కు రవీందర్, స్థానిక వైద్యులు ఇందారపు రామకృష్ణ, వైశ్య సంఘం మండల అధ్యక్షులు సాయిని శ్రీనివాస్,స్థానిక హార్ట్ ఫుల్ నెస్ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



ధర్మపురి యువ ఫోటోగ్రాఫర్ కు జాతీయ స్థాయి అవార్డు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురికి చెందిన యువ ఫోటో గ్రాఫర్ వడ్లూరి సాత్విక్ జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీలో 'ఎక్సలెన్స్ ఆఫ్ ద ఇయర్' అవార్డును సొంతం చేసుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ శాఖ సహకారంతో నిర్వహించిన 15వ ఆగస్టు ఉత్సవాల జాతీయ స్థాయి స్పాట్ ఫోటోగ్రఫీ పోటీలో సాత్విక్ తీసిన 'హై స్కై సెలబ్రేషన్' ఫోటో ఈ అవార్డుకు ఎంపికైంది.గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వికాస భవన్‌లో నిర్వహించిన ఫోటో ప్రదర్శన, అవార్డుల ప్రదానోత్సవంలో నగదు బహుమతి, ప్రశంసాపత్రాన్ని సాత్విక్‌కు అందించారు. గతంలోనూ ఆయన తీసిన పలు ఫోటోలు రాష్ట్ర స్థాయి పోటీల్లో అవార్డులకు ఎంపికై ప్రదర్శించబడ్డాయి. జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న సాత్విక్‌ను ధర్మపురికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

పుష్కరాల పనులపై అదనపు కలెక్టర్ పరిశీలన

ధర్మపురి, ప్రభాతవార్త:



గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ధర్మపురిలో చేపడుతున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ శనివారం పరిశీలించారు. ముందుగా గోదావరి ఘాట్ల నిర్మాణ పనులను పరిశీలించి, భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు.అనంతరం ఉగ్ర నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన భక్తుల సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగలక్షి్మ, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఎంపీడీఓ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వివోపి భవనానికి స్థల సర్వే నిర్వహించాలని తాసిల్దార్ కు వినతి



రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ శివారులోని చిన్నమాటు, కోనేరు స్థలం సర్వే చేయించి వివో ఏ భవనానికి అనుకూలమైన స్థలం కేటాయించాలని తాసిల్దార్ పర్ణంది సుమన్ కు గ్రామ సర్పంచ్ రెండ్ల శారద కుమారస్వామి శనివారం వినతిపత్రం అందజేశారు.

పెద్దపల్లిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన..

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

అప్పన్నపేట బైపాస్, ఇందిరా మహిళా శక్తి భవనం, బస్ డిపో, కూనారం ఫ్లైఓవర్ల పరిశీలన

నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని స్పష్టీకరణ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు, రాఘవపూర్ ఇందిరా మహిళా శక్తి భవనం, పెద్దపల్లి బస్ డిపో మరియు కూనారం రైల్వే ఫ్లైఓవర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా అభివృద్ధి పనుల ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకుంటూ పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అప్పన్నపేట బైపాస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, భూములు కోల్పోయిన రైతన్నలకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించాలని సూచించారు. రాఘవపూర్‌లో పూర్తయిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా సిద్ధం చేయాలని, అప్రోచ్ రోడ్డును బాగు చేయాలని ఆదేశించారు. అలాగే, పెద్దపల్లి బస్ డిపోలో ప్రయాణికులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించేలా పెండింగ్ పనులను త్వరగా ముగించాలని పేర్కొన్నారు. కూనారం రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణానికి అడ్డంకులుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైరింగ్ మార్పిడిని వెంటనే పూర్తి చేసి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, డీఈ రమణారెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, పీఆర్ ఈఈ శంకరయ్య, గోదావరిఖని డిపో మేనేజర్ కవిత, రైల్వే జేఈ జానకిరెడ్డి, ఆరఅండ్‌బీ ఈఈ భవ్ సింగ్, తహసీల్దార్ రాజయ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అడవిని నరికినా, వన్యప్రాణులను వేటాడినా కఠిన చర్యలు తప్పవు

పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. సతీష్ కుమార్.. కుర్మపల్లిలో ఫారెస్ట్, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్, తనిఖీలు

వన్యప్రాణుల వేటకు ఉపయోగించే వలలు, ఉచ్చులు, క్లచ్ వైర్లు స్వాధీనం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అడవులను నరకడం, మూగజీవాలను వేటాడడం చట్టరీత్యా నేరమని, వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. సతీష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా అటవీ శాఖాధికారి (డీ ఎఫ్ ఓ) ఆదేశాల మేరకు శనివారం పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో... పెద్దపల్లి, మంథని రేంజ్‌ల సిబ్బంది స్థానిక పోలీసులతో కలిసి పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో సంయుక్తంగా కార్డన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో వన్యప్రాణుల వేటకు ఉపయోగించే వలలు, క్లచ్ వైర్లు, జాలీలు, ఉచ్చులు, కత్తులు, ఇనుప కేజులు, నైలాన్ తాళ్లు, బైండింగ్ వైర్లను అధికారులు పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఎవరైనా అక్రమంగా అడవిలోకి ప్రవేశించి వన్యప్రాణులను వేటాడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా ఉక్కుపాదం మోపుతామని తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శ్రమదానం చేసి క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ ఆర్ ఓ టి. సతీష్ కుమార్‌తో పాటు మంథని అటవీ క్షేత్ర అధికారి ఎం. వినయ్ నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారులు పి. దేవదాస్, ఎన్. రమేష్, జె. తిరుపతి, జి. కొమురయ్య, సెక్షన్ అధికారులు ఎస్.డి. రహమతుల్లా, ఎం. నరసయ్య, హెచ్. మంగీలాల్, ఎండి. అమిరుద్దీన్, రవి, ముదస్సర్ షా, అలాగే బీట్ అధికారులు జి. రామ్మూర్తి, ఎస్. మెగరాజ్, పవన్ ప్రదీప్, తిరుపతి, మాధురి, రంజిత, శ్రీకాంత్, అక్తర్ పాషా, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

35 ఏళ్ల తర్వాత.. మళ్లీ బాల్యానికి!

నాటి స్నేహితుల అపూర్వ కలయిక.. జ్ఞాపకాలతో పులకించిన వేదిక

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: ఒకే తరగతి గది.. ఒకే బెంచీ.. కలిసి చదువులు.. కలిసి అల్లరి.. పాఠశాల ఆవరణలో గడిపిన ఆ రోజులు. కాలం గడిచిపోయింది. జీవితాలు మారిపోయాయి. ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలు, స్వస్థలాలకు దూరంగా గడిపిన రోజులు ఎన్నో. కానీ చిన్ననాటి స్నేహానికి మాత్రం కాలం అడ్డు కాలేకపోయింది. 35 ఏళ్ల విరామం తర్వాత ఒకరినొకరు చూసుకున్న మిత్రుల కళ్లలో ఆనందం.. మాటల్లో ఆత్మీయత.. జ్ఞాపకాల్లో బాల్యం కనిపించింది.ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదివిన విద్యార్థులు శనివారం సూరారం జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 35 సంవత్సరాల అపూర్వ కలయిక కార్యక్రమంలో ఒక్కచోట చేరారు. దశాబ్దాల తర్వాత మిత్రులంతా ఒకే వేదికపైకి రావడంతో అక్కడి వాతావరణం ఓ పండుగలా మారింది. అప్పటివరకు ఫోన్‌లో పలకరించుకున్న వారు.. కొందరు ఏళ్ల తర్వాత ముఖాముఖిగా కలుసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

నాటి అల్లరి.. నేటి మధుర జ్ఞాపకం

అప్పుడు మనం ఇలా చేశాం.. గుర్తుందా? అంటూ నాటి అల్లరి సంగతులను గుర్తుచేసుకుంటూ నవ్వుకున్నారు. తరగతి గదిలో చేసిన సరదా పనులు, ఉపాధ్యాయుల మందలింపులు, కలిసి ఆడు కున్న ఆటలు, పాఠశాల వేడుకలు.. ఇలా ఒక్కో జ్ఞాపకాన్ని నెమరు వేసు కుంటూ మళ్లీ బాల్యంలోకి వెళ్లిన అనుభూతిని పొందారు. కొందరు పాత ఫొటోలను చూపించగా.. మరికొందరు అప్పటి సంఘటనలను గుర్తుచేస్తూ నవ్వులు పంచుకున్నారు.

గురువులను చూసి.. భావోద్వేగం

తమకు విద్యాబుద్ధులు నేర్పిన విశ్రాంత ఉపాధ్యాయులు రామస్వామి, శ్రీనివాస్, ఉపేందర్, స్వరూపరాణి కార్యక్రమానికి హాజరుకావడం విద్యార్థుల్లో మరింత ఆనందాన్ని నింపింది. గురువులను 35 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆశీస్సులు తీసుకున్నారు. అప్పట్లో తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులుగా ఉన్నప్పుడు గురువుల మందలింపులు కూడా ఇప్పుడు మధుర జ్ఞాపకాలుగా మారాయని పేర్కొన్నారు.



వయసు పెరిగినా.. స్నేహం మారలేదు

జీవితంలో ఎన్నో మలుపులు వచ్చినా చిన్ననాటి స్నేహం మాత్రం చెక్కుచెదరలేదని ఈ కలయిక నిరూపించింది. పాత చింతకాయ పచ్చడి ఎప్పటికీ కమ్మగానే ఉంటుంది అన్నట్లుగా.. 35 ఏళ్ల నాటి స్నేహబంధం కాలంతో మరింత బలపడింది. నాడు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లే వరకు కలిసి ఉన్న మిత్రులు.. ఇప్పుడు కుటుంబాలు, బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ ఆత్మీయత మాత్రం అలాగే ఉందని ఈ సమ్మేళనం చాటిచెప్పింది.ఈ సందర్భంగా జెట్ల సంధ్యారాణి, హనుమంతచారి, సరిత, కపివర్ధన్ తదితరులు పాల్గొని సందడి చేశారు. ఒకరి కుటుంబ వివరాలను మరొకరు తెలుసుకుంటూ, పాత మిత్రుల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కలయికను కేవలం ఓ వేడుకగా కాకుండా.. తమ బాల్యాన్ని మరోసారి తలచుకునే మధురమైన అవకాశంగా భావించారు. చివరగా ఇకపై ఏటా లేదా నిర్ణీత వ్యవధిలో ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. జీవిత ప్రయాణంలో ఎన్ని దూరాలు వచ్చినా.. చిన్ననాటి స్నేహానికి దూరం ఉండదని, ఈ బంధాన్ని జీవితాంతం కొనసాగిస్తామని మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైన రైజింగ్ సన్ విద్యార్థులు



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి త్రోబాల్ సెలక్షన్ ట్రయల్స్‌లో రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన తాజ్ బాబా, ఫైజాన్ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి వెల్లడించారు. సబ్ జూనియర్ విభాగంలో ఎంపికైన ఈ విద్యార్థులు అక్టోబర్ 4వ తేదీన హైదరా బాద్‌లోని ఘట్‌కేసర్‌లో గల అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. తాజ్ బాబా, ఫైజాన్‌లకు అభినందనలు తెలిపి, రాష్ట్రసాయిలోనూ సత్తా చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



పెరుమాండ్ల నవీన్‌కు ప్రతిష్ఠాత్మక భారత్ కల పురస్కారం

జూలపల్లి,ప్రభాతవార్త: హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో తేలుకుంట గ్రామానికి చెందిన పెరుమాండ్ల నవీన్‌కు భారత్ కల పురస్కారం-2026 అవార్డు లభించింది. సినిమాటోగ్రఫీ రంగంలో బెస్ట్ సినిమాటిక్ ఫిల్మ్‌మేకర్ విభాగంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.2010 సంవత్సరం నుంచి ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగుతున్న నవీన్ తన సృజనాత్మకత, ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఫోటోగ్రఫీతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం ప్రస్తుతం సినిమాటోగ్రఫీ రంగంలోనూ కొనసాగుతూ, పలు అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతున్నారు.ఆయన ప్రతిభను గుర్తించి భారత్‌కల పురస్కారం అందించడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు,శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ పుర స్కారం నవీన్ ప్రతిభకు లభించిన గుర్తింపుతో పాటు, భవిష్యత్‌లో మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నా రు. తనకు అవార్డు అందించిన నిర్వాహకులకు, ఇప్పటివరకు తనను ప్రోత్స హించిన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సహచరులకు పెరుమాండ్ల నవీన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనలో మరింత బాధ్యతను పెంచిందని, సినిమాటోగ్రఫీ రంగంలో మరింత సృజనాత్మకంగా పనిచేసేందుకు ప్రేరణనిచ్చిందని తెలిపారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి

గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ గరిమ అగర్వాల్



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను సాధించా లని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి బియ్యం, కూరగాయలు, నెయ్యి తదితర ఆహార పదార్థాల నాణ్యతను, గడువు తేదీలను స్వయంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతోందా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించి నట్లుగా నెలకు నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్, ప్రతిరోజూ గుడ్డు అందిస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాగునీటి శుద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో గురుకులాల్లో సీటు దక్కడం గొప్ప అవకాశమని, సమయాన్ని వృథా చేయకుండా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

ఆయిల్ పంటతో అధిక లాభాలు

వాతావరణ పరిస్థితుల అనుకూలంగా పంటలు వేయాలి

మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆయిల్ ఫామ్ పంట లాభదాయకమైనది నీళ్ల తక్కువ తీసుకునే పంట మరియు వరి ఎకరం పండించే దానిలో మూడు ఎకరాలు ఆయిల్ ఫామ్ పండించుకోవచ్చని రైతులకు బోయిన్ పల్లి మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి . అలాగే ప్రస్తుతం నీరు తక్కువగా వుంది కాబట్టి కూరగాయలు మరియు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించడం జరిగింది. వరి సాగు తగ్గించాలని ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించడం జరిగింది.తక్కువ నీటితో సాగు చేయగల శనగ, వేరు శనగ, పొద్దు తిరుగుడు , పెసర, నువ్వులు, మినుములు, మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చని తెలిపారు.అలాగే నీటిని సంరక్షి ంచుకుంటే నే ప్రయోజనం ఉంటుంది కనుక వీబీ జి రామ్ పథకం కింద రైతులు తమ బోర్ల చుట్టూ రీచార్జ్ గుంతలను



తవ్వుకోవాలని, దీనికి అయ్యే ఖర్చు సుమారు 36000/ ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు 100 శాతం రాయితీపై అందచేస్తుందని తెలిపారు.పంట కుంటలు వరద నీటిని నిల్వ చేసుకోవడానికి ఒక గుంట స్థలం లో 72000/ రూపాయలతో 100 శాతం రాయితీ పై నిర్మించుకోవచ్చని, ప్రభుత్వ భూముల్లో, కొండ ప్రాంతాల్లో ఊరకుంట నిర్మాణాలు, ఇంటి నుండి వచ్చే మురుగు నీటిని ఆదా చేసుకోవడానికి ఇంకుడు గుంత 6,700 రూపాయల తో వీబీ జి రామ్ పథకం కింద నిర్మించుకోవచ్చని సూచించారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హాస్టళ్లపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మొహమ్మద్ నిసార్

తిమ్మాపూర్, ప్రభాత వార్త

అక్టోబర్ 3: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హాస్టళ్లపై సమగ్ర విచారణ చేపట్టి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ నూస్తులాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ నిసార్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫైర్ వివిది లేకుండా, నివాస అనుమతులతో వాణిజ్య హాస్టళ్లు నిర్వహిస్తున్నారనే అంశంపై విచారణ జరిపించాలని ఆయన కోరారు. అలాగే సర్వే నంబర్ 272కు సంబంధించిన అంశాలపై కూడా సమగ్రంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను వెంటనే విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు నిసార్ తెలిపారు.

హామీల అమలుపై ఆది శ్రీనివాస్ సమాధానం చెప్పాలి

.చల్మెడ లక్ష్మీనరసింహారావు.

.వేములవాడ ప్రభాతవార్త:

ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ఇతర అంశాలను తెరపైకి తెచ్చి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆరోపించారు. శనివారం వేములవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన రూ.5.04 లక్షల పరిహారం హామీని ఎప్పుడు అమలు చేస్తారో తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంకపల్లిలోని 45 కుటుంబాలకు పరిహారం ఎప్పుడిస్తారో చెప్పాలని, హామీ అమలు సాధ్యం కాకపోతే ముంపు గ్రామాల ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు.48 వేల ఎకరాల భూముల అక్రమాల ఆరోపణలపై పూర్తి ఆధారాలు, గ్రామాల వారీగా వివరాలు, సర్వే నంబర్లు, 2,400 ఎకరాల స్వాధీనానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన ఎన్నికల అఫిడవిట్లలోని ఆస్తుల వివరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు స్పష్టమైన గడువు ప్రకటించి, భక్తులకు



పూర్తిస్థాయి దర్శనాలు ఎప్పటి నుంచి కల్పిస్తారో తేదీ వెల్లడించాలని అన్నారు. గుడి చెరువు రింగ్‌బండ్ పూర్తి చేసేందుకు అవసరమైన 22 ఎకరాల భూమిని సేకరించాలని డిమాండ్ చేశారు.రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మిడ్ మానేరు నీటితో మల్కపేట రిజర్వాయర్‌ను నింపి, చందుర్తి మండలంలోని చెరువులకు సాగునీరు అందించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం నిధులు, గడువులతో కూడిన స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని చల్మెడ లక్ష్మీ నరసింహారావు డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్, గజ్జెల రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓయూ సభను విజయవంతం చేయండి



రుద్రంగి ప్రభాత వార్త

:ఉస్మానియా యూనివర్సిటి లో ఈ నెల 6న నిర్వహించనున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎమెసేఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రుద్రంగి మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ మాట్లాడుతూ.. మాదిగ ఉప కులాల హక్కుల సాధన కోసం, ఎస్సీ వర్గీకరణ త్వరితగతిన అమలు కావడం కోసం విద్యార్థి లోకం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశంలో ఓయూలో జరిగే ఈ జాతీయ సదస్సు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు. విద్యా రంగంలో మాదిగ విద్యార్థుల హక్కుల సాధనపై ఈ సభలో చర్చించనున్నట్లు తెలిపారు. రుద్రంగి మండలం నుండి మాదిగ బంధువులు, మేధావులు, యువకులు మరియు విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగారపు గంగాధర్, మండల అధ్యక్షుడు దయ్యాల నరేష్, ఉపాధ్యక్షుడు రోమల అశోక్, అధికార ప్రతినిధి దయ్యాల రమేష్, తర్రే మనోహర్, దయ్యాల పెద్దలు, దయ్యాల శ్రీనివాస్, అక్కినపల్లి దేవయ్య, నేరెళ్ల శ్రీనివాస్, అక్కినపల్లి నరేష్, రాగుట్ల గంగరాజం, సింగారపు శ్రీనివాస్, దయ్యాల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమంపై బీజేపీ క్షేత్రస్థాయి పరిశీలన

..వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీజేపీ రాష్ట్ర ఎస్ఐఆర్ కార్యక్రమ ఇన్‌చార్జి హరిదాసు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమై సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా హరిదాసు మాట్లాడుతూ దేశంలోని ప్రతి అర్హుడైన భారతీయుడికి ఓటు హక్కు ఉండేలా బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇతర దేశాలకు చెందిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు తొలగించడం వంటి అంశాలను గుర్తించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఈ నెల 7వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని, కొత్త ఓటర్లు, నోటీసులు అందుకున్న వారు అధికారిక గుర్తింపు పత్రాలతో మున్సిపల్ కమిషనర్ లేదా తహసీల్దార్ ఎదుట వివరాలు సమర్పించాలని సూచించారు.బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో



హరిదాసును స్వామివారి ప్రసాదం, కండువాతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుమ్మరి శంకర్, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, వివేక్‌రెడ్డి, జవ్వాజి శేఖర్, కోల మారుతి, మల్లేశం యాదవ్, సాయి, మోక్షిత్, హరీష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి ఆలయంలో దాడిని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఖండించవా?



.వేములవాడ ప్రభాత వార్త:

సరస్వతి ఆలయంలో చోటుచేసుకున్న దాడి ఘటనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్పందించకపోవడాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ ప్రశ్నించారు. ఆలయంపై దాడి వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.ఆలయాలు, దేవతా విగ్రహాలు, హిందూ ఆచారాల విషయంలో రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు హిందూ సమాజం మనోభావాలను గౌరవిస్తున్నామని చెప్పుకుంటూ.. మరోవైపు ఆలయానికి సంబంధించిన ఘటనపై మౌనం వహించడం ఎందుకని ప్రశ్నించారు.ఓట్ల రాజకీయాల కోసం మౌనం వహిస్తే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు. ఆలయంపై దాడిని ఖండించే విషయంలో రాజకీయాలకు అతీతంగా స్పందించాలని ప్రతాప రామకృష్ణ అన్నారు.హిందూ దేవాలయాల పరిరక్షణ, భక్తుల మనోభావాలకు గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆలయాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.వేములవాడలో ఆలయాల అంశాలు గతంలోనూ రాజకీయ చర్చకు దారితీశాయి; ఆలయ అభివృద్ధి, విస్తరణపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు వైద్యాధికారులు వేణుమాధవ్ శనివారం వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి ఉచితంగామందులు అందించడం జరిగిందన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలనువివరించారు. ఆరోగ్య నియమాలు పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శశికళ, అర్చన, కేజీబీవీ ప్రత్యేక అధికారిమంకు వనిత, ఎఎన్ఎం లలిత, ఆశా కార్యకర్తలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలి



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త

:క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని సర్పంచ్ సింగం శ్రీహరి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఈర్ల పర్శరాములు అన్నారు. మండలంలోని నిజామాబాద్ గ్రామ పరిధిలో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లా అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా శనివారం ముగిసింది. హోరహోరీగా సాగిన ఈ క్రికెట్ టోర్నీలో జగిత్యాల, నిజామాబాద్ జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి. చివరి నిమిషం వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో జగిత్యాల జట్టు ప్రథమ, నిజామాబాద్ ద్వితీయ బమతులను గెలుచుకుంది. గెలుపొందిన జట్లకు సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజుయాదవ్, వార్డు మెంబర్ తాళ్లపల్లి మధుగౌడ్, సయ్యద్ మస్తాన్, కొండం శివ, హాజరేయస్వద్ ట్రస్టీ!! పౌండర్ సయ్యద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ బమతులను అందజేశారు.

మంథని ఆనవాళ్లు లేకుండా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం

మార్కెట్‌ను కూలగొట్టి నాలుగు నెలలైనా ప్రారంభం కాని పనులు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:

మంథనిలో గత ఆనవాళ్లు లేకుండా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథనిలో నూతనంగా నిర్మించనున్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ , పబ్లిక్ హెల్త్ ఈఈ అధికారులతో ఫోన్ మాట్లాడి మార్కెట్ నిర్మాణంలో జాప్యంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గంలోని పిల్లల భవిష్యత్ కోసం వారి జీవితాల కోసం ఒక్కసారి కూడా ఆలోచించలేదన్నారు. కానీ మంథని చరిత్రను రూపుమాపడానికి చూస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల అనాలోచిత నిర్ణయాలతో మంథని మార్కెట్ ఆనవాళ్లు లేకుండా పోతున్నాయని, మంథని పుట్టినప్పుడే ఈ మార్కెట్ పుట్టిందని, ఈ మార్కెట్ ఆనవాళ్లు ఉండవద్దని, చరిత్ర కనబడనీయవద్దని కుట్రలు చేస్తున్నాడని అన్నారు. నాలుగు నెలల క్రితం మార్కెట్ నిర్మాణం కోసం ఉన్న మార్కెట్‌ను డిస్మెంటల్ చేశారని, ఇప్పటి వరకు తట్టెడు మట్టి తీయకుండా ఉండటం అవమానమన్నారు. నాలుగు నెలలు డిజైన్స్‌కు పోతే కట్టడానికి ఇంకా ఎన్ని ఏండ్లు పడుతుందో అధికార యంత్రాంగం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద సమాజంలో కూరగాయాలు అమ్ముకునెటోళ్ళ ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు ఉంటారని వాళ్లను ఒర్వకుండా చెట్టుకొకరు పుట్టకొకరిని చేసిండని ఆయన వాపోయారు. రెండు రోజుల క్రితం కాటారంలోని మార్కెట్ ను



సందర్శించగా అక్కడ కూడ ఇలాగే వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది పుష్కరాలు వస్తయని, అప్పటిలోగా మార్కెట్ పూర్తి కాకపోతే చిరువ్యాపారులకు తీరని నష్టమే ఉంటుందని ఆయన అన్నారు. శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నా పనులు చేయకుండా ఇంకా ఏదో గొప్పగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవ చేశారు. మున్సిపల్ భవనం, ఆసుపత్రి మంచిగా ఉన్నా కూడా కమీషన్ కోసం ఎక్కడెక్కడో కట్టిస్తున్నాడని, పురాతణ ఆనవాళ్లు లేకుండా చేయాలన్నదే వారి లక్ష్యమని అర్థం అవుతుందన్నారు. తన తుది శ్వాస వరకు ప్రజల పక్షాన పోరాటం చేసి మంత్రి కి ప్రజాక్షేత్రంలో పనిస్మెంట్ ఇప్పిస్తానని అన్నారు. తండ్రి ఆశయాలని పదేపదే చెప్తున్న మంత్రి ప్రజలను ఇబ్బంది పెట్టడం, వ్యాపారులను ఎటు కాకుండా చేయడమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మంత్రి అధికార యంత్రాంగం మార్కెట్ పనులు ఎందుకు మొదలుపెట్టలేదో జవాబు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ రాజు గౌడ్, మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ తో పాటు



బాధిత కుటుంబానికి ఐదు వేలరూపాయలు ఆర్థిక సాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన అక్కపాక రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు, శ్రీనుబాబు ఆదేశాల మేరకు శనివారం గ్రామ సర్పంచ్ వనం రామచంద్ర రావు పరామర్శించి ఆ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, మాజీ సర్పంచ్ కాసిపేట ఓదెలు, వార్డు సభ్యుడు మల్లారపు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్డూరి ప్రవీణ్, వడ్ల శ్రీనివాస్, వేము సత్యం, రత్న రాజేశం, అక్కపాక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

280 మందికి పరీక్షలు.. 12 మందిలో దృష్టిలోపం గుర్తింపు



గొల్లపల్లి, ప్రభాతవార్త:

జిల్లా అంధత్వ నివారణ సమితి, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో చిల్వకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని సుమారు 280 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, 12 మంది విద్యార్థుల్లో దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో త్వరలో ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ శ్రవణ్, నేత్రాధికారి కె. తిరుపతి, ఫార్మసిస్టు శ్రీలత, ఏ ఎన్ ఎం రవళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సౌకర్యార్థం కేశనపల్లిలో బతుకమ్మ ఘాట్ మెట్ల నిర్మాణానికి శ్రీకారం

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో కోర్లకుంట చెరువు కట్ట వద్ద ప్రత్యేక పూజలు

బతుకమ్మ ఘాట్ మెట్ల నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త:

రాబోయే బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో చర్యలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు.. గ్రామంలోని కోర్లకుంట చెరువు కట్ట వద్ద మహిళల సౌకర్యార్థం బతుకమ్మ ఘాట్ మెట్ల నిర్మాణ పనులకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, గ్రామ సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఘాట్ మెట్ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. పండుగ సమయాల్లో మహిళలు సులువుగా నీటి వద్దకు వెళ్లేలా శాశ్వత ప్రాతిపదికన ఈ బతుకమ్మ ఘాట్‌ను నిర్మిస్తున్నామని



నాయకులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు గ్రామస్తులు, మహిళలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య, వార్డు సభ్యులు గూట్ల శంకర్, గూట్ల ఓంకార్, కలవచర్ల మల్లయ్య, పెరుక సమ్మక్క ఎల్లయ్య, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 నిర్వహణ

రామగిరి ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ లోని అన్ని ఏరియాలలో అక్టోబర్ 02 నుండి 31 వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 ను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఆర్జీ త్రీ, ఎపిఎ జి.ఎం కార్యలయం నందు శనివారం నిర్వహించిన కార్యమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిజ్ఞ చేసి, కార్యాలయ పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్ధతులలో రికార్డులను బద్రపరచడం, తదితర అంశాల పై కార్యక్రమం నిర్వచించడం జరుగుతుందని, స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమములో అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన



పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు, తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ బద్రపరచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళీకృష్ణ, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.లక్ష్మీ నారాయణ, పర్యావరణ అధికారి ప్రశాంత్ జీవన్, విభాగధిపతులు ఎస్.రవి కుమార్, యండి.ఆసిఫ్ యాసిన్, ఆర్.రాజేశ్వరి, కె.శ్రీహర్ష, యండి.ఆసిఫ్, తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలకు నిరసనగా రైతుల ధర్నా

లో వోల్టేజీతో ఒకే రోజు కాలిపోయిన 15 మోటార్లు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

వ్యవసాయ పొలాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోవడంతో లో వోల్టేజీ సమస్య తలెత్తి వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని ఆరోపిస్తూ చందోలి గ్రామ రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై మండలం లోని చెందోలి గ్రామ రైతులు శుక్రవారంసుమారు గంటపాటు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. గత కొద్దిరోజులుగా సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు లో వోల్టేజీ సమస్య కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని అయితే ఒక్కరోజులోనే 15 వ్యవసాయ మోటార్లు కాలిపోయాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి పంటలు కోత దశకు చేరుకున్న సమయంలో అప్రకటిత విద్యుత్



కోతలు, లో వోల్టేజీతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. మోటార్లు కాలిపోవడంతో మరమ్మతులు, కొత్త మోటార్ల కొనుగోలు కోసం అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. వెంటనే లో వోల్టేజీ సమస్యను పరిష్కరించి, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను సమయపాలనతో అందించాలని డిమాండ్ చేశారు.రైతులు రోడ్డుపై బైఠాయించడంతో సుమారు గంటపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న గొల్లపల్లి ఏఈ రాకేష్ కుమార్, ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.



పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచులు గోస్కుల జలంధర్,నల్ల నీరజ సతీష్ రెడ్డి, అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి, ఇబ్రహీం నగర్ అంగన్వాడీ సెక్టార్ల పరిధిలోని గొల్లపల్లి, ఇస్రాజ్‌పల్లి గ్రామాల్లో బాలింతలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. క్రిమిసంహారక మందులు వినియోగించకుండా నాణ్యమైన కూరగాయలను ఇంటి ఆవరణలోనే పెంచుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. పాలు, మొలకెత్తిన గింజలు, మిల్లెట్స్, ఆకుకూరలు, పండ్లు తీసుకోవడం ద్వారా రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.కార్యక్రమంలో గొల్లపల్లి ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్లు జ్యోతి, జానకి, పంచాయతీ కార్యదర్శి రాజు, ఏఎన్ఎం రజిత, అంగన్వాడీ టీచర్లు పద్మ, సత్య, ఆయాలు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పటిష్టంగా అమలుకు చర్యలు

ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్...

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ కరీంనగర్ విచ్చేసిన సందర్భంగా టిఎన్జీఓ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం టిఎన్జీఓ నాయకులు టిఎన్జీఓ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ గారి పర్యవేక్షణలో కరీంనగర్ టౌన్‌లోని పలు ఆసుపత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఇ హెచ్ ఎస్) అమలు తీరు, ఉద్యోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స సమయంలో ఎదురవుతున్న సమస్యలను ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించారు. సన్‌రైజ్ హాస్పిటల్‌లో నిర్వహించిన మీట్ , గ్రీట్ కార్యక్రమంలో మారం జగదీశ్వర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం ఉద్యోగులకు ఇ హెచ్ ఎస్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, ఉద్యోగులకు నాణ్యమైన చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అపోలో రీచ్ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ లను కూడా సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న ఉద్యోగులు, పేషెంట్లను కలిసి ఇ హెచ్ ఎస్ ద్వారా అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు వరప్రదాయిని వంటిదని, ఈ పథకం ద్వారా నగదు రహిత వైద్య సేవలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా హృదయ సంబంధిత చికిత్సలు, మోకాళ్ల కీళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పేషెంట్లు తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నిబంధనల ప్రకారం ఉద్యోగులకు పెన్షనర్లకు వైద్య సేవలు అందించే సమయంలో ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయకుండా వైద్య సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి యాజమాన్యాలు స్పష్టం చేశాయి. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎంప్లాయిస్ హెల్త్ స్కీం సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం కు సంబంధించిన ఏ సమస్య ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే, సంబంధిత ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం లో టిఎన్జీఓ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణ్ రావు, టీజీవో అధ్యక్షులు కాళీ చరణ్, టిఎన్జీఓ రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్, జిల్లా నాయకులు ఎండి.మహమూద్, ఎలిగేటి రవీందర్, కైతోజు సుగుణాకర్, శ్రీనివాస్ స్వామి, గంగారపు రమేష్, రాజేష్ భరద్వాజ్, సుమంత్ రావు, అజ్గర్, కిషన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈనెల 9న తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతర

వలస సుభాష్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త .. జగిత్యాల పట్టణంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం లో కరీంనగర్ లోని ఫిలిం భవన్ ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతర నిర్వహిస్తున్నట్టు సంకల్ప సంస్థ వ్యవస్థాపక వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ తెలిపారు వారు మాట్లాడుతూ జనం నుండి వచ్చింది జానపదం అలాంటి జానపదాన్ని భావితారాలకు అందించేందుకు మా సంకల్ప సంస్థ కలల పట్ల సంస్కృతి పట్ల కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు జానపద కళాకారులు మహిళా కోలాటం బృందాలు యక్షగానం బతకమ్మ ఆటపాట తెలంగాణ సంస్కృతి ప్రతిబింబే విధంగా జానపద కళాకారులచే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి జానపద కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమానికి వచ్చే కళాకారులు సమాచారం కోసం ఈ సెల్ నెంబర్ ను 9 4 4 0 9 8 8 0 0 1 సంప్రదించాలని పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు అంతరించిపోతున్న జానపద కళలకు అడ్డుకట్ట అడుగంటి పోతున్న పల్లె వాతావరణం కి అడ్డు చెయ్యి కనుమరిగి పోతున్న సహజ జీవనశైలికి వెలుగు కిరణం కలలు 64 వీటిని చతశ్షష్టి కళలు అంటారు ఇందులో వృత్తి కళలు కూడా ఉన్నాయి కలనే వృత్తిగా చేసుకుని జీవించడమే కళగా మలుచుకొని బ్రతుకు బండి లాగుతున్న జాతులు ఉన్నాయి అవివారికి సహజంగా వచ్చినయ్ కళా జీవితంలో ఒక భాగం జనం నుండి సహజంగా ఏర్పడిన కలలే జానవదాలు వాటిని ప్రదర్శించి ప్రతిబింబ చేయడమే నేడు మా సంకల్ప సంస్థ నుండి కృషి చేస్తున్నామని అందుకు జానపద కళాకారులు తెలంగాణ రాష్ట్ర జానపద సంస్కృతిక జాతరకు వచ్చి వారి కళా ప్రదర్శన ఇచ్చి మేం తెలపెట్టిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతిక జాతర ప్రధాన ఉద్దేశం అందుకే మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ జానపద కళాకారుల కోసం కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు కార్యక్రమం వచ్చిన కళాకారులకు ఉచితంగా ప్రదర్శన సర్టిఫికెట్లు ఇస్తామని ఆయన తెలిపారు అశేష అనుభవం కళా నైపుణ్యము ప్రదర్శించే ఈ మహా జాతరకు కళాకారులకు ఆహ్వానమని జానపద కళలను సంరక్షించి భావితరాలకు అందించడమే మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయం అని వలస సుభాష్ తెలిపారు..

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ శనివారం పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పట్టణానికి చెందిన పాంపట్టి శివ, బట్టు శ్యాంసుందర్ మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే జగిత్యాల మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగి ఆవారి ఆనందం మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆనందం మృతి పట్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి లక్ష్మణ్ విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులను కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. వారి కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో జగిత్యాల ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పిప్పరి శ్రీనివాస్, కస్తూరి గంగాధర్, మెరుగు సత్తన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగిపై అర్ధరాత్రి దాడి అమానుషం

విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాంజీ



జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: సారంగాపూర్ సెక్షన్ పరిధిలోని సారంగాపూర్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎల్ఎంఒ ఫణి చంద్రశేఖర్‌పై రాత్రి 11.30 గంటల సమయంలో జరిగిన దాడిని విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడి చేయడం అమానుషమని, ఇలాంటి ఘటనలు ఉద్యోగుల భద్రతకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, 327 విద్యుత్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కార్యదర్శి నూనావత్ రాంజీ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న విద్యుత్ ఉద్యోగులపై దాడులకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఫణి చంద్రశేఖర్‌పై దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆత్మగౌరవం, భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.....

శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నకాష్ నవదుర్గ దేవా సమితి నిర్వాహకులు మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించనున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల సుజాత రాముతో పాటు నకాష్ నవదుర్గ దేవా సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్‌ను సందర్శించిన అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త,



జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ప్రారంభమైన బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్‌ను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్టోర్‌లో షాపింగ్ చేసి, నిర్వాహకులు అందించిన కూపన్‌ను ఫిల్ చేసి కూపన్ బాక్స్‌లో వేశారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్ ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాగుల ప్రదీప్, నాయకులు, స్టోర్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్స్ శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ స్టోర్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్ ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మనపురి పవిత్ర మహేష్, సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, పంబాల సుజాత రాము, బొల్లారపు స్వప్న గిరిధర్, క్యాదాసు నవీన్, నాయకులు శరత్, నిర్వాహకులు మరియు తదితరులు ఉన్నారు.